శ్రీరస్తు.

సంగీత ఉషాపరిణయ డ్రామా.

ఇది,

హైదరాబాద్ దక్కన్, జిల్లా కరీంనగర్, తాలూకా

సుల్తానాబాద్, కస్బ పెద్దాపల్లి కాపురస్థుండగు

కిషన్ శింగ్ అండు సన్ రాజారాం ఆనందకవి

ఫొటగ్రాపర్ చే రచియింపబడి.

రాజశ్రీ, గోనె - వేంకటశ్రీనివాసరావ్ సర్దేశముఖ్

సర్కార్ ఆరో[illegible] [illegible]రా గారి

ద్రవ్యసహాయంబు వలన

వంకాయల - కృష్ణస్వామి శెట్టివారి

స్వకీయ

శ్రీరంగవిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపంబడియె.

చెన్నపట్టణము.

1908

For Reference Not to

దీనివెల) రిజిష్టర్డ్ కాపిరైట్. (అణాలు-౮.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

విజ్ఞాపనము.

ఆర్యులారా!

ఏను జ్ఞానయుక్తుండనైననాటనుండి బుధజన సేవా పరతంత్రుడనై భక్తియుక్తు లెదంబొదల వారలుపన్యసించు భాగవత భారతాది పురాణశ్రవణంబుగావింపుచుండి యొక్కనాఁ డేదేనియు నొకగ్రంథంబును రచియింపవలయునని మనంబున సంకల్పించియు నట్టిసామర్థ్యంబు లేమిం జేసి కొన్ని పదంబులు, కొన్ని జావళీలు, కొన్ని శృంగారపద్యంబులు, రచియించిన పిదప వానింజూచి కొందరు మిత్రాగ్రగణ్యులు యేదేనియు నొకనాటకంబు రచియింపవలయునని వచియించిన సరియని సమయోచితంబులగు కొన్ని వాక్యంబులంబలికి వారల నానందింపంజేసి నిజనివాసంబులకనిపి పిదప స్వశక్తిసామర్థ్యంబులందలంచి హరిని హరిస్మరణంబుగావించి ధైర్యంబవలంబించి సముద్రమథన నాటకంబును వచనరూపకంబుగరచియించి యాసచివుల డెందంబుల కానందంబుగలుగంజేసి తర్వాత కొంతకాలంబునకు పాంచాలీస్వయంవరంబును, పరకాలునిచరితంబును, హరికథల కుపయోగంబగునటుల విరచించి పిదప సంగీత రుక్మిణీకల్యాణనాటకంబును, పదపద్యరూ

పకంబుగ నుషాపరిణయ నాటకంబును, అభినవ సంగీత శకుంతల నాటకంబును, హరిశ్చంద్రనాటకంబును, ఊర్వశీ శాపవిమోచనంబును, అఘోర కలికాలదుర్మార్గప్రవర్తనంబును, హాస్యరసతరంగిణియును, శరణాగతరక్షణ నాటకంబును, లోనగు మరికొన్ని నాటకంబులు విరచించి పైనుదహరించిన గ్రంథంబులు ముద్రింపించి ప్రచురింపంజేయునట్టి సామర్థ్యంబు లేమింజేసి ప్రభువుల కొందరి ననుసరించియు విఫలమనోరథుండనై గతాగతకారియైన యుయ్యాలయుంబోలె డోలాయమానమానసుండనై కటకటంబడి కొన్ని మాసంబు లూరకుండి కలియుగ గతాబ్దంబు లైదువేల యెనిమిదింటికి సరియగు ప్లవంగసంవత్సర ఆశ్వీజబహుళ త్రయోదశీ మందవారంబున డెందంబున కత్యంతానందంబు గలిగిన తక్షణంబ స్వగ్రామంబు విడచి నుత్తరాభిముఖుండనై చనిచని గోదావరీదర్శనంబు గావించి స్నానపానాదుల తృప్తిజెంది నస్పూరుజేరి, తద్గ్రామంబునంగల స్వకీయారామంబున తగువారిం గూడి యూధికల గానంబువినుచు మహోల్లాసంబున నున్న మహారాజ రాజశ్రీ, గోనె. వెంకటముత్యంరావు ధొరవారి పౌత్రులును శ్రీవేంకట సూర్యారావు మహారాజులుంగారి పుత్రులునునగు రాజశ్రీ, వేంకటశ్రీనివాసరావు సర్దేశముఖ్ సర్కార్ ఆరాంగిర్ వగైరాగారినిదర్శించి యేను రచియించిన నాటకంబులలో నేదేనియు నొకనాటకంబును ముద్రింపించుమని విన్నవించిన మత్ప్రార్థనంబుంగైకొని ప్రసన్నహృదయులై యియ్యుషా పరిణయనాటకంబును జగత్ప్రఖ్యాతికై ముద్రింపించి ప్రచురింపంజేసిరి.

మఱియు పైనుదహరించిన నాటకాదులు ప్రభువులసహాయసంపత్తి వలనను ఆర్యుల యాశీర్వచనమువలనను నిల్లే యచ్చువేయింపంబడి ప్రకటనకాగలవని నిటల ఘటిత ముకుళితకరకమలుండనై శ్రీమన్నారాయణుని నతులొనర్చుచున్నవాడను,

ఇట్లు,

రాజారాం ఆనందకవి.

పాటగ్రాపర్.

శ్రీరామజయం.

సూత్రధారి ప్రవేశము.

క॥ శ్రీకంధరసతి నుతపద । శ్రీకంధరనీలగాత్ర శ్రితజనపోషా।
భీకర మదరిపుశోషా । శ్రీకరనస్ఫారిధామ సీతారామా॥

అవధరింపుము.

సూత్ర॥ ఔరౌరా నేడెంతసుదినము యీనాటకం బవలోకించుటకై రసికాగ్రేసరులు హెచ్చరికతోవచ్చి ముచ్చటగా విశ్రమించియున్నవారలు మేలుమేలు చాలాసంతోషంబాయె నరి(అనియాలోచించి) సూత్రధారేశ్వరియగు నటి యింతవరకు రాదయ్యె కారణం బేమో తెలియదు (అని విచారించి)

అఠాణారాగం-ఏకతాళం.

నటీ యిటురాగదే॥ న॥ పల్లవి॥ కుటిలకుంతలే సిరాకగోరి చూచుచున్నారువో॥ న॥ ఘల్లుఘల్లుమాని కాళ్ళగజ్జెలందియాలుమ్రోయ। యుల్లము

కాపిరాగం - ఏకతాళం.

సూత్ర॥ గజవదనానను సరగునబ్రోవర। అజవందితని న్నభినుతిజేసెద॥ గజా॥
పార్వతినందన పన్నగభూషణ। పాపవిమోచన పరమదయానిధీ॥ గజా॥
వరనస్పూరిని వాస విఘ్నహరా। సురనరవర కిన్నరనుతచరణా॥ గజా॥

గజానన దర్శనము.

గజా॥ వరంబ్రూహి వరంబ్రూహి సూత్రధార నీకు జయమగుగాక.

సూత్ర॥ గిరిజానందనా! మన్నాటకంబు నిర్విఘ్నంబగు నటుల వరంబు కటాక్షించుము.

గజా॥ నీనాటకంబునకు విఘ్నంబుగాకుండునటుల వరంబొసంగితిం గాని స్వర శబ్దాదిదోషరహితంబునకై పంకజాసనురాణియగు వాణిం బ్రార్థింపుము.

అని గజాననుడు నిష్క్రమించుట.

అఠాణారాగం-ఏకతాళము.

సూత్ర॥ వాణీ సమదబంభారవేణీ॥ వా॥ పల్లవి॥ యేణీలోచనా। వీణాపుస్తక।
పాణీ-పల్లవ-పాణీ-పద్మజ-రాణీ-కోకిల-వాణీ॥ ఓ॥ వాణీ॥ తల్లి రాగ

దవె కల్పావల్లి। ఓ॥ త॥ పల్లవాధరీ। భాసురాగాత్రీ। యుల్లమూన నీ మృదుపాద। పల్లవములనమ్మితి। ఓ॥ వాణీ॥

సరస్వతీ ప్రత్యక్షం.

సురటరాగం-ఏకతాళం.

సర॥ వరములుగోరుము కరుణతోనొసగెద। సురుచిరగుణసూత్రధారా। ఇక ॥ వ॥
కరివరదుడునిను గాచిరక్షించును। పరమకృపను సూత్రధారా। ఇక ॥ వర॥

సూత్ర॥ తల్లీ! మన్నాటకంబున గాన శబ్దజ్ఞానాదిదోషంబులు లేకుండునటుల వరంబొసంగుము.

సర॥ సరి నీవుగోరిన తెరంగున వరంబొసంగితింగాని నాటకం బారంభింపుము.

అని యిరువురు నిష్క్రమించుట.

శ్రీ ర స్తు.

సంగీత ఉషాపరిణయ డ్రామా.

ప్రథమాంకము.

౧-టి రంగం—సభామండపసీను.

బాణాసురుడు కుంభాండాదులతో చేరుట.

బాణు॥ కుంభాండా! యీభూమండలంబున నాతో బోరాడంజాలిన వీరుడు గలడా?

కుంభాం॥ (లేచినిలిచి) బలితనూభవా! యీపదునాలుగు భువనంబులలో మీరెరుంగని బలవంతులుగలరా?

బాణు॥ మంత్రిశేఖరా! ఉమానాథుండగు మహేశ్వరుని దర్శించివత్తము.

కుంభాం॥ చిత్తము చిత్తము, (అని అందరు నిష్క్రమించుచున్నారు)

౨-వ రంగం—శంకరసభ-సౌధసీను.

శంకరుడు॥ గిరిజా! అదుగదుగో చూడుము బాణుండు వెగంబున నాద్రరసంబుదళుకొత్త మంత్రిసహితుండై వచ్చుచున్నవాడు. (చూచి

పార్వతి॥ ప్రాణేశ్వరా! బాణునిసమాచారంబు మీరెరుంగరా (అని తిరిగి

మంత్రులతో బాణుడు చేరుట.

బాణు॥ (నిటలతటఘటిత ముకుళితకరకమలుండై) హరహర పార్వతీరమణా నుహాదేవశంభో కైలాసవాసా చంద్రశేఖరా నమోనమో.

(పదం) కాపిరాగం-ఏకతాళం.

దేవదేవబ్రోవవేర దేవశంకరా। భావజారిభయవిదారి భక్తవత్సలుడవు ... గంధకారిఅబ్జధారి ఆర్తరక్షకా। మందరధరనందితపద। మన్మథ ...

వాక్యం॥ చండికానాథా! సమదవేదండ తండతుండంబుల ధిఃకరించు మదీయ దోర్దండంబుల కండూతిదీరునటుల భండనంబున నాతో బోరాడునట్టి దండిమగని నీభూమండలంబునంగాన గాన నీతో భుజాయుద్ధంబు జేయ నుత్సహించితి క్షమించి రారమ్ము లెమ్ము (అని శంకరునికరం బవలంబించిన)

శంక॥ (కోపముతో) ఒరేదురాత్మా! మదించి కన్నులు గానరాక వర్తిపుచున్నవాడ వౌరౌరా నీధ్వజం బకారణంబుగవిరిగి నేలంగూలిననాడు నీభుజాదండంబుల ఖండించునట్టి నాయట్టిదండిమగనితో నీకు నఖండ భండనంబు చేకురు నికపోపొమ్ము (అని శంకరుం డంతర్ధానంబు జెందిన నందరు నిష్క్రమించుచున్నారు.)

3-వ రంగం — సౌధసీమ.

ఉషాసుందరి మదిరాక్షిసహితయై

సౌధోపరిభాగంబున జేరుట.

ఉషాసుందరి॥ మదిరాక్షీ! చూచితివా నాడెందంబున కపరిమితానందంబగునటుల చందురుండు గాయుచున్నవాడదుగో,

మదిరాక్షి॥ విలాసినీమణి! నేడేమో సంతోషితస్వాంతవై యుల్లసిల్లుచున్న దానవు సరి యొక్కసారి కరకమలంబున వీణబూని గానంబు జేయుము యేనువిని యానందించిచని నిద్రించెద.

ఉషా॥ సరి (అని గానంబొనర్చి) నీమనంబున కానందంబుగల్గినదా,

మది॥ శహబాష్, నాడెందంబున కానందంబాయెను. నేనుబోయినిద్రించెద నీవుపరుండుము (అని మదిరాక్షి నిష్క్రమించుట.)

ఉషా॥ (నిద్రించి దిగ్గునలేచి నలుదిక్కులుజూచి, తనలో)

వాక్యం॥ ఇదియేమహాశ్చర్యము యెవరుగావచ్చును యెందుబోయెను (అ చూచి) అగపడరే అదుగదుగో అతడేకావచ్చునా కాదుకాదు అది యీదీపస్తంభంబు కీనీడగావచ్చును, అతడు లేడుగదా యీగదిలోవా లేడుగదా (అని లేచిపోయిచూచి) అకటకటా యీగదిలోలేరు యిది యేమోకాని యాలోచనకు సరిపడకయున్నది.

(పదం) కాపిరాగం-ఏకతాళం.

యిదియేమొమాయ తెల్యదు మది తాపమే మొనిల్వదు । అడుగడుగో। కారిదుగో। నాహృదయేశుం డెందుబోయె॥ యిది॥ ముదమలరారఁగ వనుబిగియారఁగ । యెద నెదగదియించిమించి। యధరమానెనహాహా॥ యిది॥

వాక్యం॥ నాహృదయేశుం డెందుబోయెనో కదా నయ్యయోపోయెనో నన్ని వియోగదవానలంబున బడద్రోసిపోగలడా కాదుకాదు, నాడెందంబు నంగల యభిప్రాయంబరయుందలంచి యీసౌధంబులోననే డాగియుండ వచ్చును యింకను మరియొకసారి వెదకిచూచెద(అని సౌధంబెల్లెడలం వెదకి కానక)

అఠాణరాగం-రూపకతాళం.

కలయేతప్పక యిది కలయే । చెలువుడనను గలసి మెలసి నలయించుట సొలయించుట॥ కల॥

వాక్యం॥ కలగాదు వచ్చిపోవుట కల్లగాదు మరేదియుగాదు యిదినాపూర్వ కర్మఫలంబుగావచ్చును, కలయైనచో శాటికాకచాకర్షణాదులు గల్గుటకు కారణంబేమి మరియు యధరంబున కపోలఫలకంబున కటిప్రదేశంబున కుచకలశంబుల బాహుమూలంబుల యూరుయుగంబుల నింక ననేకమర్మస్థానంబుల నఖదంతక్షతంబులుండుటకు కారణంబేమి ముమ్మాటికి యిది కలగాదుకాదు, హా ప్రాణేశ్వరా! యెందు బోయితివోకదా కటకటా(యని తిరిగిచూచి)అడుగడుగో వేగుచుక్క బొడుచుచున్నది, నికనేమిసేతు ఆహా పడపడపడయని రెక్కలు గొట్టుచు మిక్కిలి నిక్కి అర్రెత్తి కొక్కొరొకో యని కుక్కుటంబులు గూయుచున్నవి, భారద్వాజంబులు బలుకుచున్నవి, అహాహా మత్ప్రాణేశ్వరుం డెందుబోయెనో కదా అడుగడుగో నిదివరకురాడయ్యె యీనిర్భాగ్యురాలి కంతభాగ్యమా అల్లదుగో కావలివనితలు మేల్కొనుచున్నవారలు దూర్పు వెలవెలబారుచున్నది నామనోనాయకుంగానకనైతి తప్పెతప్పె యేమిట్లు ప్రలాపించుచు మేల్కనియుండిన చెలులువచ్చెదరేమొ వారిముఖకమలంబులుజూచిన సిగ్గుగాదా యీశాలువగప్పుకొని పరుండెద(అనిపరుండుట)

—* మదిరాక్షి పద్మాక్షి శుకవాణి భ్రమరవేణి చేరుట. *—

పద్మాక్షి॥ శుకవాణీ! నేడింతవరకు నుషాసుందరి గానరాకయున్నది కారణం బేమి,

శుకవాణి॥ పద్మాక్షీ! నేనెరుంగనుమా భ్రమరవేణికేమైనా దెల్యవచ్చు.

భ్రమరవేణి॥ మీరుజేయునట్టి ప్రసంగం బౌమదిరాక్షికె దెల్యునుగాని నాకేమి దెలియుదు, ఆమెకామెకే మిక్కిలిస్నేహము, నొకకంచంబున దినక పోయినను నొకమంచంబున నిదురించుట వారికి సహజమైయున్నదిగాన ఆగోష్ఠి వారిది వారికే దెలుసు మనకేమి దెలియదు.

మదిరాక్షి॥ అఠాణరాగం-ఏకతాళం.

నేనేమెరుగుదు చెలులార నీరజముఖి వార్తలజాడ। మీామనమున కోపమదేల। మీారలుజనిచూడరదేల॥ నేనే॥ (వాక్యం)నేను నిన్నటిరేయి జని యీయుషాసుందరితో నొకముహూర్తమాత్రం వేడుకగా కలసిమెలసి గానాభినయ నృత్యవీణాదుల నవలోకించి నాలకించినందుకా మీారిపుడు నన్నింతకసరుట నేటినుండి యికనేనీమేడపైకిరాను లేవే వోభ్రమరవేణి,

భ్రమర॥ (వేడుకగా) వదినెగారు వోవదినెగారు మీాకింతకోపమా వేడుకలకంటిని కాని నిన్నెన్నడైన నెగ్గులుబలికితినా నీవా యుషాసుందరితోమాటలాడుటదోషమా పోనిమ్ము, నేడేమొ నీకన్నులునిదురగోరుచున్నది రాత్రెల్ల శివరాత్రైనటులనేతోచుచున్నది సత్యమేనా,

మది॥ (సిగ్గుచే మొగంబుద్రిప్పుకొని) యిక మీావద్దనుండగూడదు, మీారందరునొక్కటియై నన్నొక్కటిగాజేసి నెగ్గులుబెట్టుచున్నవారలు గాన నేనాపెద్దదొరసానిగారి సముఖంబుననేయుండెద, యికమీాసమాధానమైనదానినే యుంచుకొనుడు, శుకవాణీ యిదినీకిష్టమేకదా,

శుక॥ మదిరాక్షీ! పరియాచకంబునకై మేమిపుడుబలికినపలుకులు నెగ్గులని తలంచి నీమనంబున ఘనంబగు కలతజెందవలదుసుమా యిక బలిచక్రవర్తిమనుమరాలిని జూతమురమ్ము (అని అందరు మేడపైకిబోయి) ఓ మదిరాక్షివదినే! యిటుజూడుము యింకాకోపముదీరలేదా యదియటుండనిమ్ము ప్రతిదినంబు పంచపంచ యుషఃకాలంబునందులేచి సుచిత

కృత్యంబులం దీర్చుకొని నీ కొనిమాటి పాటఁబాడుచు నుండునట్టి బిత్తరి నే డింతవరకు నిదురించుటకు కారణం బేమి,

మది॥ నిన్నటిరాత్రివేళ వెన్నెలబైట వేడుకగా చాలాసేపు పాటఁబాడుచు మేల్కొనియుండెంగాన నిదుర చాలక బోవుటచే సడిచేయక యున్నది (అని తిరిగిచూచి) సఖులారా అదుగనుగో చూడుఁడు చిరునగవు నెమ్మోమున వెలయు చిత్రరేఖ వచ్చుచున్నది. (చిత్రరేఖ పికవాణి చేరుట.)

చిత్రరేఖ॥ పికవాణీ! నేడే మొకాని చెలికత్తె లెవరు గానరాదు నిదియునుం గాక ప్రతిదినం బిదివరకు నుషాసుందరి వేళానుకూలంబులగు రాగంబు లాలాపించుచుండుంగాని నేడది గూడా లేదు కారణం బేమి తెలియదు నీవైనా దెలుసుకొనిరమ్ము పోమ్ము.

పికవాణి॥ సరి తెలుసుకొని యొద (సని చల్లగా) ఓమదిరాక్షీ!

మది॥ ఓహో యేమమ్మా పికవాణీ,

పిక॥ ఎచ్చటనో ఓహో యనుచున్నావు.

మది॥ ఈమేడపైననే యున్నదానను, (మా.

పిక॥ కుంభాండుపుత్రియగు చిత్రరేఖ వచ్చినదని యీయుషాసుందరితో జెప్పు

మది॥ (కరంబున నుషాసుందరిని దట్టుచు) తరుణీమణీ! చిత్రరేఖవచ్చిన దిక లేలెమ్ము.

ఉషా॥ (దిగ్గున లేచి కన్నులు దుడుచుచు వేసటతో) కొమ్మా! చిత్రరేఖను రమ్మనుము పోమ్ము.

మది॥ చిత్రరేఖా! ఉషాసుందరి రమ్మనుచున్నది రమ్ము,

చిత్ర॥ ఇదుగో వచ్చుచున్నాను (అని మేడపైకి బోవుట.)

ఉషా॥ (తలవంచి సిగ్గుతో) చెలీ చిత్రరేఖా! రమ్ము, యీ మణిమయాసనంబున గూర్చొమ్ము.

చిత్ర॥ సఖీ! నీవాకనకాసనంబున వసియింపుము.

ఉషా॥ సరి (యని చింతచేగూర్చుండుట)

చిత్ర॥ (తనలో) ఈ లికుచకుచ ముఖకమలంబు జూడ మిగులచిన్నబోయి యున్నది, బడబడి వేడినిట్టూర్పులు విడుచుచున్నది, మున్నురంజగు నును సిగ్గు నెమ్మొగంబున మొలకలెత్తుచున్నది, మేనెల్లగగుర్పొడుచుచున్నది చిన్నెలు వేర్వేరై యున్నవి, ఆలోచన జేయుదగియున్నది (అని ఆలో

చించి (ప్రకాశముగా) సఖులారా! మీమీపనులు దీర్చుకొనుడు పొండు,

మది॥ సరి, (అని మదిరాక్షి మొదలగువారలు నిష్క్రమించుట)

చిత్ర॥ ఝంఝూటిరాగం-ఏకతాళం.

ఇంతీ మదనుమదదంతీ చెంగల్వబంతీ నాతో యీపంతమేలా ॥ ఇం॥ వింతలేలా చింతలేలా । సాంతముగ దెలుపుమిక॥ ఇం॥ (వాక్యం) తరుణీమణీ! ప్రియసఖురాలనైన నన్నుంగనుంగొని సిగ్గుపడి తలవంచి నూరకుండుట ధర్మమగునా తగదు తగదు.

వసంతరాగం-ఏకతాళం.

మొగమెత్తిమాటాడవె । మగువా తగవా తగదిక॥ మొగ॥ నగుమొగమున సిగ్గుగలిగి మిగులవగలబొగలనేల॥ మొగ॥ (వాక్యం) బింబాధరీ నీకింత భయంబేల నాతో బలుకవేల చిలుకలకొల్కి నీయలుక నామనంబున ములుకులవలె నిలిచియున్నదిగాన నీమనంబునంగల యభిప్రాయం బెఱింగింపుము (అని ఆలోచించి) సరి, (యని నవ్వుచు) యికవినుము,

ఝంఝూటిరాగం-రూపకతాళం.

మగువా నీమనమునగలమాటలు దెలిపెద ॥ మగు ॥ వగకానిగూఢి యిపుడెడబాసియు । వగలబొగలినటుల దోచుచున్నది ॥ మగు॥ (వాక్యం) కొమ్మా! నీమనంబునంగల యభిప్రాయం బాసాంతంబుగ నెఱింగితి నిక జెప్పవము చెప్పకయున్న నీయన్నతోడు,

ఉషా॥ [సిగ్గును మోహంబునుంగదుర] లలనా! తెలుపవలయునా హా [యని తలవంచుట]

చిత్ర॥ సంశయంబేల దాచక చెప్పుము.

ఉషా॥ [ఖేదమోద మోహంబులచే] యికవినుము,

కేదారగౌళ-రూపకతాళం.

నామనవివినుమా । యనుమానమేల దెలిపెద నీకిక చెలి॥ నా॥ లేమ నిన్నరేయినిదురబోవగ కోమలాంగుడరుగుదెంచిరమ్మని । ప్రేమమీరగా రవించిమించియు । కాముకేళినేలిమేలుమేలనె॥ నా॥ [వాక్యం] మగువా! సొగసుకాడు మిగులవగగులుకు పలుకులనుపలాలించినంత పంచశరుండు విల్వంచి గుణంబు మ్రోయించి పొంచి శరాసనంబున సాయకంబు సంధించి యించుకైనం గటాక్షించక లక్షించి మించిన క్రోధంబుపసంహరించక వాడియగునర

విరిసాయకంబు నాయురంబుదూరిపారనేసిన నిలుపోపం జాలక తాలిమిదూలి యీసొగసుకానిబలిమూలి గాఢాలింగనంబుగావించినంత నాతండుమస్తుంౘై దత్తరిలి నిగనిగయనుపగడంబుల వగదెగడుయధరంబౌని సునుచెక్కులు వాడియగు పలుమొనలచే చురుకుచురుక్కననొక్కి గురుకుచంబుల చిరుగోటికత్తుల మొత్తంబుల నెత్తురులుగ్రమ్మగ్రుమ్మ తనువెల్ల ఝల్లుఝల్లుమన కుచాగ్రంబులు నులిమి నీవిసడల్చినంత వెడవిలుతుండడిదంబు ఝళిపించి నిలునిలుమనియదల్చి యార్చిపేర్చిన పరవశతవహించితి బిదప నారసికశేఖరుండేమేమి సరససల్లాపంబులుసలిపెనో నేనెటుంగంగ దేకురంగలోచనా[యని సిగ్గునతలవంచుట]

చిత్ర॥ [తనలో]యీమగువ మిగుల విరహానలసంతప్తమానసయై బొగలుచున్నదిగాన యీచపలనేత్రి కుపకారంబొనర్చి యపరిమితానందంబుఁ జెందజేయవలయు, [ప్రకాశముగా]

బిలహరిరాగం-ఏకతాళం.

సుందరీ తాపముజెందకు నీ సందేహంబులుదీర్చెద నో॥ సుందరీ॥ యెందుకుయీచింత నేనీ సుందరునిగొనివచ్చెద నిచ్చెద॥ సుం॥ (వాక్యం) మరియు నింకొకసమాధానంబుజెప్పెద నవధరింపుము, యీ పదునాలుగు భువనంబులలోనంగల రాజవర్యులాదియగు వారిచిత్రపటంబునవ్రాసి కొనివచ్చెద నందు నీమనోధనం బపహరించినవానిం జూపిన తత్క్షణంబునం బట్టుకొనితెచ్చినీకిచ్చెద నంతవరకుసంతాపింపకుండుము యిక నేనరిగెద(అని చిత్రరేఖ నిష్క్రమించుట)

ఉషా॥ [తనలో] పదునాలుగుభువనంబులలోనం గలవారినెల్ల పటంబుసలిఖించి తెచ్చెదననిపల్కిచనియెంగాని నందు నామనోహరుని లిఖియించునోలిఖియించదోకదా నొకవేళలిఖియించితెచ్చినా యీమదనమోహనాకారుంగొనివచ్చియిచ్చునో లేక మోహజలనిధిలోబడనైచి సమయోచితంబులగు తియ్యనిపలుకులుబలికి గృహంబునకరుగునో యిక నేమిసేతు మరేమిదోచకయున్నది(అని తిరిగిచూచి)అదుగదుగో చిత్ర విచిత్రపటంబుంగైకొని వచ్చుచున్నది(అనునెడ చిత్రరేఖచేరుట)

చిత్ర॥ సఖీమణీ! యిటుజూడుము,

తోహార॥ సావధానముగ నవలోకింపుము సరసిజాయతాక్షీ । భూనలయం బాదిగ పదునాలుగు భువనంబులవారిఁ । చూపుమింద్రు నీపుదిహారి యుంచిన సుందరాంగునిపుడె । వేడుకచే గొనివచ్చెదనిచ్చాన వికచాంబుజవదనా॥ (వాక్యం) శుకవాణీ! యిదుగిదు గోచూపుము.

తోహార॥ సురుచిరసంగీతవిశారదులను జూడుతరళనయనా। గరుడకింపురుష గంధర్వాదుల గనుముకమలవదనా। సతతయౌవనులు స్వేచ్ఛవిహారులు సరసవాక్చతురులా। ధృతియుతులా సిద్ధసాధ్యులనుగను తోయజాతపాణీ। విమలసౌఖ్య సంపద్వైభవులగు వీరినిగనుము బలా । సమరమరుద్యక్షరాక్షసాదుల నతులితబలయుతులా। కామరూపములై కొనిజగములు గలయదిరిగియిష్టా । కామ్యములను బడసెడిసన్నగులను గనుము చపలగాత్రీ॥ (వాక్యం) గరుడగంధర్వాదుల నవలోకించితివి సరి, యికనరవరులంజూడుము వారిచరితంబులు వినరించెద,

తోహారార్థపదం - ఏకతాళం.

సింధురమదరిపు సింధురవైరి కళింగవిభుండితడె । బంగనురారి మదభంజనుడనదగు బర్బరేశుడితడె । సుందరధృతియుతుడూ । నుహితభుజాబలుడూ । సుందరవిగ్రహుడూ । సురుచిరతరయశుడూ । పరమపావనుడు పాండ్యభూవిభుడు॥ సిం॥ (వాక్యం) అనేక యూధాధిపిస్తి సన్నుతుడును మహాబలుండును మహాగ్రాహవ కోవిదుండును జగద్విఖ్యాతచారిత్రుండును మణిస్థగితసుభూషణుండునునగు విదర్భేశ్వరుండగు నీతనినవలోకింపుము.

తోహార॥ ఘోరతపంబున ఫాలాక్షునిమది కుతుకమొదవజేసి । కీలికీల సమమగు ఘనశూలములీల బడసెనితడూ । భగదత్తుండను వాడుచూడుమిదె పంకజదళనయనా । యిభగమనుడు యిభవైరివిక్రముడు నితని బొగడదరమా॥ [వాక్యం] ప్రఫుల్ల పుండరీకలోచనుండగు గోవిందుండు ధరియించెడి శంఖచక్రగదాఖడ్గాద్యాయుధంబులం దాల్చి వాసుదేవుండనంబరగి రెండవగోవిందుండనని మనంబునబొంగిచెలంగు పౌండ్రకవాసుదేవుం గనుంగొనుము.

తోహార॥ ద్విజశుశ్రూషయు సూనృతవ్రతము ధీవిశాలతయునూ । విజయాటోపము చాపనైపుణియు వీరవిక్రమమునూ। రజనీనాథ కులప్రదీపకులు రాజముఖిరోగనుమీ। ధర్మజభీమార్జునమాద్రిసందనుల మహితయశుల

గనుమీ॥ [వాక్యం] మరియ్యును,

తోహర॥ బలిమిఁ సర్వనృపాలురన్నదిమి పంకజాక్షసుతుఁడౌ। బలుఁడౌ కర్ణ
భుజాబలమహిమచె బలుగర్వాన్వితుఁడై । రాజరాజనప్రసిద్ధికెక్కి సుర
రాజవైభవమునఁ। రాజకీర్తిసాంద్రుఁడైనయీ కురురాజుతిరళనయనా॥

వాక్యం॥ తక్కినదేశాధిపతులగు వీరింగనుంగొనుము మరియు,

తురుష్కతోడిరాగం-ఏకతాళం.

వనజాయతాక్షి జూడు యదువంశావీరులఁ। మణిమయహారుల దిన
కరతేజుల వనధిగభీరులఁ॥ వన॥ (వాక్యం) శూరసేన యుద్ధవ బలభద్ర
సాత్యకి కృతవర్మ సాంబ గద సునందన అక్రూరాదులు వీరి నవలోకింపుము.

పార్సిస్టైల్-ఏకతాళం.

కంజాతనేత్రుఁడు యదుకుంజరుఁడౌ కృష్ణుఁడు। కంజాతబాణుఁడువీఁడు
కల్కి చూడు వేడుకఁ। మంజులావాణీ। మధుకరవేణీ। కంజాతపాణీ॥ కం॥

ఉషా॥ (తనలో, దరస్మితవదనయై) వీఁడు నా మానధనంబపహరించిపోయిన
తెక్కలికాడుగాఁడుగదా [ప్రకాశముగా] సరి, తరుణీమణీ నింకను వివ
రింపుము.

చిత్ర॥ వీఁడు నందుని ప్రపౌత్రుండును గోవిందుని పౌత్రుండును కందర్పునిపు
త్రుండునగు ననిరుద్ధుండనువాఁడు వీనింగనుంగొనుము.

ఉషా॥ [సంతోషముతో] మదవతీ నన్నుమారునిపాలుసేసి పోయిన చోరుని
పటంబునలిఖియించి నామనంబున కానందంబుగలుగంజేసితివి నిన్నుగా
నియాడ నాతరంబగునా మానినీమణీ వీనిగోత్రాన్వయనామధేయంబుల
వివరింపు వినియెద,

చిత్ర॥ [తనలో] యిది మోహావస్థచే పరితపించుచున్నదిగాన నేనిప్పుడు విన
రించిన యనిరుద్ధుని పూర్వోక్తగసమాచారంబులు దీనిచెవులకు వినఁబడ
నేలేదుగదా, మరియు పురుషులపై ఘనంబుగ మనంబునిల్పిన పువ్వుబోఁ
డులకును యశ్లే మగువలపైమనంబునిల్పిన మగవారలకును తనువు పర
వశతనహించి పంచేంద్రియంబులు తమతమ వ్యాపారంబులు దక్కియుం
డును ఆహా మరునిమాయ యిట్టిదిగదా [యని ప్రకాశముగా] మదవతి
వీఁడు యశోదానందనుండగు గోవిందునిపౌత్రుఁడు యనిరుద్ధుండనువాఁడు

ఉషా॥ లోలవిలోచనా! వీనితో మాధ్యనిపోరున ననగి పెనగునట్టి యుపాయంబు నపాయంబు లేకుండ నాలోచింపుము.

చిత్ర॥ చెలీ! చెలువుని నవలీలం గొనివచ్చి నీ కేళీగృహంబునంగల బువ్వుల పాన్పున బరుండంజేసెదంగాన నేనువచ్చునందాక సంతాపింపకుండుము యిక నేనరిగెద. [అని చిత్రరేఖ వియద్గమనంబునంజనుట]

ఉషా॥ [తనలో] ఆహా శబాష్ చిత్రరేఖసామర్థ్యంబు బొగడ నెవ్వరికైనం దరంబుగాదు, యిక యీ సౌధంబులోనికరిగెద.

అని యుషాసుందరి నిష్క్రమించుట.

౪-వ రంగం—అనిరుద్ధుని కేళికామందిరము.

అనిరుద్ధుడు దనకులసతితో నిదిరించుట.

చిత్ర॥ తోహార॥ మదనకుమారుడు నిజసతిరతిశ్రమ నిదిరించినవాడూ। మది ముదమున నెత్తుకచనవలె యీమగువ సౌధమునకుఁ॥ వాక్యం॥ దయావిహీనురాలనై యీపురుషాగ్రగణ్యు నెత్తుకొనిచని యీయుషాసుందరి కొప్పగించిన యీతనిసతి మేల్కొని గృహంబు నెల్లెడల వెదకి భర్తంగానక నేమనిపరితపించునోకదా [అనిఆలోచించి] దీనియవస్థనాకేలవీనింగొని వియద్గమనంబునం జని మత్సఖీమణి మనోరథంబుసఫలంబుగావించుటయే నాకుందగినవ్రతంబు, యేనిక్కడ దయాదాక్షిణ్యంబులుగలిగి వీనింగొని పోవకయున్న నుషాసుందరి స్మరజ్వరపీడితయై వగల బొగలగలదు గాన నాలస్యంబు జేయక నీతనింగొనిపోయెద, [అని అనిరుద్ధుంగొని వియద్గమనంబునం జనుట.]

౫-వ రంగం—సౌధసీమ.

ఉషాసుందరి చేరుట.

ఉషా॥ [తనలో] గీ॥ స్వప్నమునవచ్చి రతికేళిసలిపి నాదు। మనసు దొంగిలి
పోయిన మదనసుతుని। పటమునలిఖించి కన్నులపండువుగను। జేసిదో
డ్తెత్తునని వానిజేరజనియె॥ వాక్యం॥ గాన నిదివరకురాక తడవుజేయుటకు కారణంబెయ్యదియో నాలోచనకు సరిపడకయున్నది [అని తిరిగి చూచి] అదిగదుగో సుందరాకారుండగు కందర్పనందనుంగొని కుంభాండునందన వచ్చుచున్నది, [అనునెడ చిత్రరేఖ అనిరుద్ధుంగొనివచ్చి యుషాసుందరి తల్పంబున నిడి,]

గీ॥ వీడు నినుస్వప్నమందున గూడినట్టి । వాఁడొ మరియొకవాఁడొ యీవాసన్న కాని । జూడు వేడుకలూర నీజోడు కాఁడు । యతఁడొ కాఁడొ నేనెఱిఁగితి నబ్జవదనా॥

ఉషా॥ [నిదురచే తల్పంబుననున్న యనిరుద్ధుంజూచి]

గీ॥ కలలోఁజనుదెంచి నెమ్మదిగరుగఁజేసి । నతికఠినచిత్తుఁడై పిదనాఁటిపనిన । నాఁడెయియ్యాఁడుకాఁడె హో వనజనయన । నవ్వులకుఁబట్టీకింకవగ సన్ను నీవు॥ వాక్యం॥ గాని స్వప్నమందున వేడుకఁగాఁజూచినవానిఁ బటంబున లిఖియించి యిదెచూడుమని చూపువారలుగలరా నొకవేళ వ్రాసిచూపిరేని తోడనే మనోజవంబునంజని వానింగొనివచ్చి యిచ్చువార త్రిభువనంబులంగలరా సఖీ! యీ చిత్రకౌశలంబును సాహసంబును మనో వేగంబును నీకుంగాక నొరులకుఁగల్గనేరదు, చెలీ! నామనోహరునిగొనివచ్చి డెందంబున కానందంబుగలుగంజేసిన నిన్ను బొగడఁదరమా తరుణీమణీ! యేనునీకు ప్రత్యుపకారంబు జేయంజాలంగాన నుపగూహనం బొసఁగి వేడుకొనియెద [నని చిత్రరేఖం గౌఁగిటంజేర్చి] లలనామణీ! యీ ఋణం బెటులఁదీర్చుకొందునో కదా?

చిత్ర॥ సుందరీ! నీయుపగూహనంబు లభించుట మత్పూర్వపుణ్యంబుగాదా యేనెంతదాన దయయుంచుము పోయివచ్చెద [అని చిత్రరేఖ నిష్క్రమించుట]

ఉషా॥ [తనలో] యీమారాకారుఁడు నిదురాసక్తుండై తనువుమరచియున్న వాఁడిక యేమిసేయుదు మరేమితోచకయున్నది [అని ఆలోచించి] చరణనూపురంబుల ఝుణంఝుణనినదంబు చెలంగ నృత్యంబుసల్పి యీసరసాగ్రేసరుండు మేల్కొనుసమయంబున దవ్వులకరిగినిలిచి యీ మారాకారుని యభిప్రాయంబు తెలిసెద [అని నృత్యంబుసల్పి] యీసుందరాకారునకు జాగ్రతగల్గుచున్నది, యిక పిరిందికిఁజని కదలకనిలిచెద, నదుగో! కర చరణాద్యవయవంబులు నించుకగదలుచున్నవి [అని వెనుకకరిగినిలిచియుండు]

అనిరుద్ధు॥ [లేచి మైవిరిచి కన్నులందుడుచుకొని పైకిఁజూచి యాశ్చర్యముగా]

ఝంఝూటిరాగం-ఏకతాళం.

అహోహో యిదేమొకమాయ యద్భుతమాయ । యేమిదోచదాయ బాధ మెవరిదో తెలియదాయ॥ అహో॥ ప॥ హారునిమాయయో । ఘురహ

రునిమాయయో। మరునిమాయయో॥అహా॥ [వాక్యం] శహబాష్ ననే సహస్రమణిదీపికా నిచయంబులును సుధాధామసురుచినపహసించు హంసతూలికాతల్పంబును చందనాగరు కస్తూరి పునుగు జవ్వాజి ఘుమఘుమ పరిమళంబును నెల్లెడల విచిత్రవస్తు సముదయంబులుంగలిగి వింతహరువుల వనులచే విస్తరిల్లు యీ కేళికాభవనం బెవరిదిగా వచ్చునో [యనితిరిగి చూచి యుషాసుందరింగని] ఔరౌరా ధగద్ధగాయమానంబై నిబిడసజలదపటలంబుంబాసి చనుదెంచిన మెఱుంగుదీగయో విరహిణీజనుల డెందంబులు గలంచుటకై శంబరాంతకుడెత్తినచక్రమో లేకబిడౌజునితోకలహించి స్వర్గంబుననిల్వనోపకవచ్చిన శచీదేవియో దనభర్తజేయునట్టి పుణ్యజనపీడనంబు జూడంజాలక నలిగివచ్చిన శ్రీధరునిరాణియో త్రిపథగామినినివరియించి చంద్రశేఖరుండు శిరంబునం ధరియించుటనెఱింగి తొలిమిదూలి యీసౌధాంతర్గతంబున వేడుకగావిహరించు హిమగిరిగారాబుపట్టియో దనభర్తకు భూలోకంబున నాలయంబు లేమనికిం దెలిసి జగడమాడి పుడమికేరుదెంచిన పలుకుల వెలందియో నదియునిదియునుం గాదు, రంభోర్వశి మేనక తిలోత్తమ హేమ మంజుఘోష మొదలగు నప్సరసలలో నొక్కతిగావచ్చును,నట్లుగాకయుండిన యీభూలోకంబునంగల బోటుల కిటువంటి నీటుగల్గునాకల్గదు, ఔరా హా నామనం బనేకవిధంబుల పారదంబు బారిన తెరంగున పరుగిడుచున్నది.

తురుష్కతోడిరాగం ఏకతాళం.

కామినిమణి నెన్నగగలనా। కాముబాధకోర్వగగలనా ॥ సోమవిజితముఖినీ। చూడచూడ మదినీ।ప్రేమజనించెను యేమిసేతుహా॥ కామి॥ (వాక్యం) ఇక్కురంగనేత్రి చెఱంగు మఱుంగున మెఱుంగులు దుఱంగలించు చనుంగవ యున్నతం బెన్నతరమా.

ఆఠాణరాగం ఏకతాళం.

యింతి మదను సమపదంతిరా । సుమబంతిరా ॥ యిం ॥ దంతిగమనరూపమెన్న ధాతకైన నలవిగాదు ॥ యిం ॥ బోటీ । మరుఘోటీ । గుణపేటీ । సుమవాటీ। నీటుబొగడ తరముగాదు ॥యిం॥ (వాక్యం) చిన్నియాడ లేడి కన్నుగవలధిక్కరించు బెళుకు కన్నులుగల యీ క్రొన్ననబోడితో పాటవంబుగ నీటుగుల్కు మాటిమాటికి క్రొన్ననవిలుకాని కూటంబు జేయవలదా,

బిలహరిరాగం ఏకతాళం.

సుందరీమణి నెన్నగతరమా సురవరులకు నరులకు నైనను । డెందమున కోరిక లూరెను నా । చందమెవరితో చెలుపుదు నహాహా॥ సుం॥

వాక్యం॥ అందమగు కుందకోరకబృందంబుల నింద సేయురదంబులును। ప్రావృట్కాలనిబిడనీలనీరదపటలంబు ననుకరించుచికురంబులును। ధగద్ధగాయమానంబులగు దర్పణంబుల దర్పంబడంచు నునుచెక్కులును । సమదకుంభికుంభంబుల పైకి గుభాలున లంఘించు కేసరిమధ్యంబుతో పోరు ఘోరంబుగ జేయుం జాలు మధ్యప్రదేశంబును। రంభాస్తంభంబుల డంబంబడంచు నూరుకాండంబులును విమరోమభీషణంబులగు దాచుల బీవమడంచు యూరుసు బొగడదరమా॥

సీ॥ కనకాంగిమైదీగ కౌగిటజేర్చిన యాతని మేనెమే ననియుందు । కోష్ఠ వాతెరసుధల్ గ్రోలి సొక్కినవాని వాతెఱ వాతెనవసుధయందు । శ్కలికసిదీర నొక్కివేడినవాని రదము తేరమ్యమా రదములరయ । ప్రొత్తె నెత్తురు గమ్మగురుకుచంబుల గుమ్మ నఖములే కొనియూదునఖా । లో రసక్షియమరు దివాణంబుపై సరసగతుల। కరముపైచినవానిదె । ము సుమ్ము । రతులనతిచమత్కృతిజూపి రమణిదయకు । ప్రాప్తుడగు । త్రిభువనపాత్రుడరయ ॥ (వాక్యం) అహాహా మరియు నీని కటా . . . క్షణంబులు సోకినం జాలదా.

సీ॥ ఈజపాధరి మోవియింపుక గ్రోలిన జంటి నీనియ చవిజూపు నేల। యీకొమ్మచన్గుబ్బలించుక నివిరిన శివలింగపూజలు చేయనేల । యీ కన్నెసుకటిపై యించుకకరముంచ యిసుకదిన్నెల విహరింపనేల । యీకన్నె మృదుపల్కు లించుకవినినంత చిల్కపల్కు . . . చేయనేల । మించుబోణిని సల్మారు మెచ్చి మున్ను। మెచ్చి మెచ్చి . . . పచ్చవిల్తు। కేళి నేలుచు సొక్కిన చాలుచాలు। స్వర్గభోగంబులనె . . . జగతిగలవె॥ [వాక్యం[రూపయౌవన లావణ్య విలాస నైపుణ్యములు వసరాదు దీనిం జూచిచూచి॥

పూరిరాగం ఏకతాళం.

ఇక నిలువతరముగా దహహా॥ ఇక॥ మకరకేతు శరవిసాయకముల। మర్మములను నాటసేయుగా॥ ఇకనిలు ॥ [దరహాసభాసమానముతో]

రునిమాయయో! మరునిమాయయో॥అహా॥ [వాక్యం] శహబాష్ నవర
సహస్రమణిదీపికా నిచయంబులును సుధాధామసురుచినపహసించు హం
సతూలికాతల్పంబును చందనాగరు కస్తూరి పునుగు జవ్వాజి ఘుమఘుమ
పరిమళంబును నెల్లెడల విచిత్రవస్తు సముదయంబులుంగలిగి వింతహొరువుల
వనులచే విస్తరిల్లు యీ కేళికాభవనం బెవరిదిగావచ్చునో [యనితిరిగిచూచి
యుషాసుందరింగని] ఔరౌరా ధగద్ధగాయమానంబై నిబిడసజలదపటలం
బుం బాసి చనుదెంచిన మెఱుంగుదీగయో విరహిణీజనుల డెందంబులు గలం
చుటకై శంబరాంతకుండెత్తినచక్రమో లేకబిడౌజునితోకలహించి స్వర్గం
బుననిల్వనోపకవచ్చిన శచీదేవియో యిందసభర్తజేయునట్టి పుణ్యజనపీడనంబు
జూడంజాలక నలిగివచ్చినశ్రీధరునిరాణియో త్రిపథగామినినివదలించి చంద్ర
శేఖరుండు శిరంబునం ధరియించుటనెంగి తొలిమిదూలి యీసౌధాంతర్గతం
బున వేడుకగావిహరించు హిమగిరిగారాబుపట్టియో దనభర్తకుభూలోకం
బున నాలయంబులేకునికిందెలిసి జగడమాడి పుడమికరుదెంచిన పలుకులవె
లందియో నదియునిదియునుంగాదు, రంభోర్వశి మేనక తిలోత్తమహేమ
మంజుఘోష మొదలగు నప్సరసలలో నొక్కతిగావచ్చును,సట్లుగాకయుం
డిన యీభూలోకంబునంగల బోటులకిటువంటి నీటుగల్గునాకల్గమ్మ, ఔరా
హా నామనం బనేకవిధంబుల పారదంబుబోరిన తెరంగున పసుగిడుచున్నది.

తురుష్కతోడిరాగం ఏకతాళం.

కామినిమణి నెన్నగగలనా। కాముబాధకోర్వగగలనా ॥ సోమవిజితము
ఖినీ। చూడచూడ మదినీ।ప్రేమజనించెను యేమిసేతుహా॥ కామి॥ (వాక్యం)
ఇక్షురంగనేత్రి చెరంగు మరుంగున మెరుంగులు దురంగలించు చనుంగవ
యున్నతం బెన్నతరమా.

ఆఠాణరాగం ఏకతాళం.

యింతి మదను సమదదంతిరా । సుమబంతిరా ॥ యిం ॥ దంతి
గమనరూపమెన్న ధాతకైన నలవిగాదు ॥ యిం ॥ బోటికీ । మరుఘోటీ ।
గుణపేటీ । సుమవాటీ।నీటుబొగడ తరముగాదు ॥యిం॥ (వాక్యం) చిన్ని
యాడ లేడి కన్నుగవలధికరించు బెళుకు కన్నులుగల యీ క్రొన్ననబో
డితో పాటవంబుగ నీటుగుల్కు మాటిమాటికి క్రొన్ననవిలుకాని కూటంబు
జేయవలదా.

బిలహరిరాగం ఏకతాళం.

సుందరీమణి నెన్నగతరమా సురవరులకు నరులకు నైనన్ । డెంద
మున కోరిక లూరెను నా । చందమెవరితో చెలుపుదు నహాహా॥ సుం॥

వాక్యం॥ అందమగు కుందకోరకబృందంబుల నింద సేయురదంబులును। ప్రా
వృట్కాలనిబిడనీలనీరదపటలంబు ననుకరించుచికురంబులును। ధగద్ధగా
యమానంబులగు దర్పణంబుల దర్పంబడంచు నును చెక్కులును । మద
దకుంభికుంభంబుల పైకి గుభాలున లంఘించు కేసరిమధ్యంబుతో పోరు
ఘోరంబుగ జేయంజాలు మధ్యప్రదేశంబును। రంభాస్తంభంబుల డంబం
బడంచు నూరుకాండంబులును విషరోషభీషణంబులగు దాచుల చీవ
మడంచు యారును బొగడదరమా॥

సీ॥ కనకాంగి మైదీగ కౌగిట జేర్చిన యాతని మేనెమే సఫలియందు । గొప్ప
వాతెరసుధల్ గ్రోలి సొక్కినవాని వాతెర వాతెరవసుధయందు । చెక్కు
లిక సిదీర నొక్కి వేడినవాని రదములేరమ్యమౌ రదములరయ । క్రొత్త
నెత్తురు గ్రమ్మ గురుకుచంబుల గ్రుమ్ము నఖములే కొనియాడునఖ … లా
ర।స్థియమరు దివాణంబుపై సరసగతుల। కరముపైచినవాని దె … ము
సుమ్ము । రతుల నతి చమత్కృతి జూపి రమణిదయకు । పాత్రుడగు …
త్రిభువనపాత్రుడరయ ॥ (వాక్యం) అహాహా మరియు దీని కటా … వీక్ష
ణంబులు సోకినం జాలదా.

సీ॥ ఈజపాధరి మోవియింపుక గ్రోలిన జంటి … నియ చవిజూచ నేల। యీ
కొమ్మ చన్గుబ్బ లింపుక నివిరిన శివలింగపూజలు చేయనేల । … న్నె
సుకటిపై యించుకకరముంచ యిసుకదిన్నెల విహరించనేల । యీ క
న్నె మృదుపల్కు లింపుక వినినంత చిల్కపల్కు … సేయనేల ।
మించుబోణిని సల్మారు మెచ్చి ముద్దు లిచ్చి మచ్చికఘన యించి పచ్చ
విల్తు కేళి నేలుచు సొక్కిన చాలుచాలు । స్వర్గభోగంబులన నేటి జగతి
గలవె॥ [వాక్యం[రూపయౌవన లావణ్య విలాస వైఖరులకు దసరారు
దీనిం జూచి చూచి॥

పూరిరాగం ఏకతాళం.

ఇక నిలువతరముగా దహాహా॥ ఇక॥ మకరకేతు దరవి … సాయకముల।
మర్మములను నాటసేయగా॥ ఇక నిలు ॥ [దరహాసభాసమానముతో]

వాక్యం॥ తరళాక్షి తడవు జేసిన తాళజాల నన్నేలుకొమ్మా। కొమ్మా బంగరు బొమ్మా। ముద్దులగుమ్మా యిటురమ్మా॥ [అనికరములుచాచుట]

బ్యాండుతరజ్ పదం- ఏకతాళం.

ఉషా॥ ప్రాణనాథ నేను పూర్వఫలము సఫలమాయె నన్ను। సూనశరుని కేళి దేల్చి సౌఖ్య జేయరా। అహో అహో అహో అహో॥ మానజాల రా। నిల్వజాల రా। రావదేలరా॥

బ్యాండుతరజ్ పదం ఏకతాళం.

అని॥ సుందరీ నీయందు మోహమందితీ సందేహమేల। మందగామినీ వేవేగ యిందురాగదే॥ అహో అహో అహో అహో। తాళజాల నే। నిల్వజాల నే। రావదేల నే॥ (అని యుషాసుందరి కరంబవలంబించి మేడలోని కరుగుట.)

గద్య.

ఇతి వసిష్ఠ గోత్రపవిత్ర హీరమాంబగర్భ రత్నాకర రాకా కైరవ
మిత్ర కిషన్ శింగ్ పుత్ర భూసురాగ్రేసరాశీర్వాద పాత్ర
సకల సుకవిరాజమిత్ర రాజా రామానంద కవి
ఫొటగ్రాఫర్ చే రచియింపంబడిన యుషా
పరిణయ నాటకంబునందు
ప్రథమాంకము.

శ్రీకృష్ణార్పణం.

శ్రీరస్తు.

ద్వితీయాంకము.

౬-వ రంగం సౌధసీమ.

మదిరాక్షి పద్మాక్షి భ్రమరవేణి శుకవాణులు జేరుట.

మది॥ [భయానకరసభరితయగుచు] ॥వాక్యం॥ చెలులార యిక నేమి సేతము.

పదం, పార్సీ స్టైల్-ఏకతాళం.

పోన్న క్రోన్న నాబోడికి చిన్నెలు వేరై యున్నావి। అన్నము సైప కున్నాది యద్భుతంబుగా। యెన్న తరమా ఓకిలింత లెక్కువగుచున్నవిమా। యన్నతోడు తెల్పజాల నన్నన్నన్నన్నా। కన్నుకవలు తెల్లనాయ చన్మోనాలునల్లనాయ। వన్నెలాడిగూడె నెవడో వన్నె కాడహా। హాహోహాహోహా॥ వాక్యం॥ పద్మాక్షి యిదేమి మాయగావచ్చును.

పద్మా॥ వాక్యం॥ నే నామెవద్దనున్న దానను గాను నాకేమి దెల్యదు యీ శుకవాణి కేమైన దెలుసునేమొ.

శుక॥ [ముక్కుపై వ్రేలిడి] వాక్యం॥ యెంత వెఱ్ఱిదానవె నేనామెవద్దనున్న దానను గాను నాకేమి దెలియదు శుకవాణికేమైనా తెలుసునేమో యని పలికితివి యెంత సత్యవంతురాలవె రాజుగారిసముఖంబునంగాని నీసమాచారంబు తేటపడదు భ్రమరవేణీ వింటివా. [అని చేతులు ద్రిప్పుట.]

భ్రమ॥ సరిసరి మీరు మాతులు బోడు[illegible]నటుల పోట్లాడుచున్నారు యీ సంగతి పరులెరిగి దనుజలోకపాలకుండగు బాణునితో నెరింగించి రేని మనకందరికి తైలము ఖర్చు దప్పిపోతుంది వెచ్చములేకనె వ్యాధి కుదురుచున్నది యేమె శుకవాణీ.

శుక॥ [చేతులార్చుచు] వాక్యం॥ తైలము ఖర్చుదప్పిపోతుంది వెచ్చములేకనే వ్యాధికుదురుతుంది యేమెశుకవాణీయని పలుకుచున్నావు నీనుదుట కొమ్ములు మొలచితే పొడిచేవు లే భ్రమరవేణి (అనిమాతిద్రిప్పుట.)

భీమ॥ [పండ్లు గొరుకుచు చేతులార్చుచు] వాక్యం॥ నీనుదుట కొమ్ములు బుట్టితే పొడిచేవులే యని పలుకుచున్నావు సరి పకవాని నీ యర చేతికి పండ్లు వచ్చితే కరిచేవులేవే.

శుక॥ [చేతులార్చుచు] వాక్యం॥ నా సవతీ యర చేతికి పండ్లు వచ్చితే కరిచేవు లేవే యని రావే పోవే యని దుర్భాషలాడుచున్నావు సరి మేనత్తకు మీసములు వచ్చితే మేనమామగారూ బావా యని పిలిచెద పోపోవె నీ లెక్కేమి మదిరాక్షి నేను దీని నేమంటి.

మది॥ ఓసే వాదులగొంపలార మీ గొడవ చాలుచాలు నిక నూరకుండుడు మనమందర మహారాజుగారి సముఖంబునకుం జని యీసంగతి నెరింగించి వత్తము రారండు. [అని అందరు నిష్క్రమించుట.]

౭–వ రంగం సభామంటపసీను.

బాణుడు కుంభాండాది మంత్రివరులతో జేరుట.

కుంభా॥ రాక్షసేశ్వరా అకారణంబుగ మన బిరుదు ధ్వజంబు పతాకలున విరిగి నేలంగూలె యిదియేమి మాయయో తెలియదుగదా,

బాణు॥ వాక్యం॥ ధ్వజంబు పతాకలున విరిగి నేలంగూలినంతమాత్రంబుననే బ్రహ్మాండభాండంబులు పరియలై పోయెనా, పోయిన బోనిమ్ము మరి యొక ధ్వజం బెత్తింపుము.

కుంభా॥ తాము తమతో బోరాడునట్టివార లీభూలోకంబున లేరని భవానీనాథుని పాలికరిగి యాతని ప్రసన్నుం గావించి నాతో భుజాయుద్ధంబుజేయుమని పలికిన నద్యాదిదేవుండగు శంకరుండు కటకటంబడి కటంబులదర కోపాటోపంబున నీ ధ్వజంబకారణంబుగ విరిగి నేలం గూలిననాడు నీ భుజంబులు తెగవ్రేయునట్టి మహావీరునితో పోరు సమకూరగలదని పలికెంగాన నేటికాపినాకపాణి వచనంబులు మనుపురావు.

బాణు॥ నేనెరుంగుదు శంకరుం డట్లు బల్కినంతమాత్రంబుననే నాభుజంబుల పెంపుదూలెనా యేమి హుం యీ పదునాలుగు భువనంబులలో నాతో సమరంబుజేయంజాలిన వీరుండుగలడా యట్టివాడు గల్గిననాడు నా బాహుబలంబు దీపింప వాని గర్వంబు సర్వంబు నపహరించి కాలుని ప్రోలి కనుపనా నన్నెరుంగవా యేమి.

కుంభా॥ దోషాచరేంద్రా ఉమానాథుండు రోషావేశంబున బలికిన పలుకులు శపించుటగాదా మీరెరుంగరా.

బాణు॥ అయినా కానిమ్ము మరేమి కాగలదో చూచుకొందము (అని తిరిగిచూచి) కుంభాండా సభకు వచ్చెడి యిభగమన లెవరుగానచ్చును.

కుంభా॥ దానవేశ్వరా యాచానలు కన్యాంతఃపురంబు గాచుకొనియుండు మదిరాక్షి మొదలగువారలు.

మదిరాక్షి మొదలగువారలు జేరుట.

కేదారగౌళరాగం-ఏకతాళం.

మది॥ దనుజేశా తెల్పెదావినూ మనవిని వినుమిక ॥దను॥ వనయూపు వన జాక్షి గనుగొనూ చుందుము నిరతము॥దను॥ వాక్యం॥ సీ చిన్నిగారాబు పట్టికి దినదినంబున కొకవింతవింతగా నగు మొగంబు వెలవెలఁబారుచున్నది నూగారవిరళం బగుచున్నది నగికంబుగ చిట్టిములు బుట్టుచున్నవి యీలక్షణంబులు జూడ భవత్కుమారికారత్నంబునకు గర్భంబు నిలిచినటులనే యున్నది నింపుకు సంశయంబు లేదు.

బాణు॥ (అదరిపడి కోపముతో) యీ వాక్యంబులు సత్యమేనా.

ఆఠాణరాగం-ఏకతాళం.

ఏమదేమి యిట్టివింత లేలగల్గె నెవ్వడా కోమలాంగి ప్రాయమెల్ల కొల్లజేసె తెల్పుడా పామరూనిముట్టి చెరబట్టికట్టి యిప్పుడే నామమడంచెద వాని నామమేమొ చెప్పుడీ॥హాహాహాహాహాహా॥ వాక్యం॥ కుంభాండా వింటివా యేనరిగి వానింబట్టికొనివచ్చెద చూడుము.

అని కరవాలంబుగొని పరుగిడుట.

౮-వ రంగం——సౌధస్థలి.

అనిరుద్ధుడు నుషాసుందరితో జేరుట.

ఉషా॥ (విచారముతో చెక్కిట చెయిజేర్చి) వాక్యం॥ ప్రాణేశ్వరా నేడేమిచేటు మూటగానున్నదో కుడికన్ను గొనయును గుడిచన్ను మొనయును కడు నదురుచున్నది మరేమిదోచకయున్నది గాన నొక్కసారి వక్షలీల నారంభింతము రమ్ము.

అని॥ సరి భవదిష్టప్రకారంబు గావింతము.

అని అక్షలీల నారంభించుట.

ఉషా॥ నాథా యిక పందెము వేయుము——అని పాశికల నిచ్చుట.

అని॥ (నక్షంబులుగొని) బిత్తరీ నిన్నోడించెద చూడుము.

ఉషా॥ (పాచికలు గొనివైచి) మనోహరా జయాపజయంబు లీశ్వర స్వాధీనంబు లెట్లైనా సరి కానిమ్ము.

అని॥ తరుణీమణి యీశ్వరుడక్కృతారంభుల ననుసరించడుగదా.

ఉషా॥ (తిరిగిచూచి భయభ్రాంతినై) వాక్యం॥ వల్లభా తప్పెతప్పె.

అని॥ తప్పిన తప్పునిమ్ము యేమైనతె చక్కగనే యాడుచున్నాను.

ఉషా॥ ఇయ్యాట తప్పాటగాదు మన రహస్యంబే దురాత్ములు జెప్పిరో అల్లదుగదుగో చూడుము మజ్జనకుండు కరవాలంబు కేలంగ్రాలసటలు బెరికిన హుమ్మని గెరలు కేసరిచందంబున మనపైకి వచ్చుచున్నవాడు యిక నేమిసేతమో చెప్పుము.

అని॥ కానున్నది కాకమానదు వచ్చిన రానిమ్ము మరేమిభయములేదు భయపడవలదు ధైర్యం బవలంబించుము.

ఉషా॥ అదుగో రానేవచ్చె.

బాణు॥ [హాశ్చర్యముతో] అవురౌరా శహబాష్ యీ మారాకారుండగు రాకొమారుం డెవడుగావచ్చును చలింపని కనకాచలంబు చందంబున ధైర్యస్థైర్యగాంభీర్యంబులుదనర ఝాడియక నాగారాబుపట్టితోగూడి వినోదంబుగ నాటలాడుచున్నాడు కేలనున్న కరవాలంబు ఝళిపించి దెగవ్రేసెదననిన చేతులాడకయున్నవి (అని తిరిగి చూచి) భటులార యీ నరాధమునిబట్టికట్టి చెరబెట్టుడు. (అని నిష్క్రమించుట)

భటులు చేరుట.

భటు॥ ఒరే దురాత్మా మాచే జిక్కితి విక నెందుబోవుచు యిటురమ్ము.

అని ॥ (కోపముతో దిగ్గున లేచి కరవాలంబుగొని) అవురౌరా నేడెంత సుదినం బీరాక్షసవీరులతో పోరు సమకూరె శహబాష్ యిక నాచలంబు బలంబు దీపింప దోషాచరులం జక్కాడి కాలునిప్రోలి కనిచెద (అని ప్రకాశముగా) వరే దురాత్ములారా! సురగరుడగంధర్వకిన్నరపన్నగాదులైన నాబారింబడి ప్రాణంబులతో బోగలరా రా రండు(అని పుడమికి లంఘించుట.)

భటు॥ దురాత్మా మా రాచకన్య నపహరించినదిగాక మాతో పోరొనర్చ నుత్సహించితివా యిక రమ్ము.

అని॥ ఒరే శుద్ధద్విపాదపశువా! నాలంబున నన్నెదిర్చి ప్రాణంబులతో నాలయంబునకుం జని యాలుపిల్లలం జూడగలవా నిలువుము.

భటు॥ కరవాలంబు కేలం దాల్చి పోటుమానిసిభంగి నెదిరించిన నేనేమైన బారిపోగలనా వరేనుర మారాజుగారి శరణంబు వేడి బ్రదుకుము సాహసింపవలదు.

అని॥ భటులార తనువుల ప్రాణంబులుగలిగియుండ బారిపోందు నట్లుగాని చో పుత్రమిత్రకళత్రాదులం దలచుకోండు (అని అర్చి వారివెంటం బడి నిష్క్రమించుట.)

౯-వ రంగం—సభామండపసీమ.

భాణాదులు జేరుట.

భాణు॥ మంత్రివరా నామనంబున కేమిదోచకయున్నది.

కుంభా॥ రాత్రించరేంద్ర మీ మనంబునకు దోచనిదెయ్యదియో వివరింపుడు. (అనునెడ తెరలో) హాహా రక్షింపురక్షింపుము.

భాణు॥ (అదరిపడి) హాహా రక్షింపుము రక్షింపుమని దీనాలాపంబులు విన వచ్చుచున్నవి వారెవరుగావచ్చును.

కుంభా॥ (తిరిగిచూచి) మనభటులు రక్తసిక్తాంగులై వచ్చుచున్నారు.

(భటులు జేరుట.) కేదారగౌళరాగం-ఏకతాళం.

భటు॥ అబ్బబ్బ మా మొరాలకింపవె యా దెబ్బలాను మేనునిండ గుబ్బలు దేలెను ॥మా॥ తబ్బిబ్బుజేసినవారి గొబ్బునా కరవాలమూన దెబ్బదీసి చంపుచున్న డబ్బాలు నెదిరింపజాల॥మా॥వాక్యం॥ దనుజేశ్వరా యా వీరవరేణ్యునితో బోరంజాలక సైన్యంబు దైన్యంబునొంది పలాయనంబై బారిపోవుచున్నది మీరు రాకయుండిన యీ పురంబునం గలవారినెల్ల నొక్కముహూర్తమాత్రంబున నిరవశేషంబుగ సమయించగల డిందుకు సందియము లేదు.

భాణు॥ (క్రోధముతో) బాలుండని నూరకుండిన బలంబులనెల్ల సమయింపుచున్నవాడు హుం యిక చూడుడు. వానింబట్టి చెరబెట్టెద (అని దిగ్గున లేచిపోవుట అందరు నిష్క్రమించుట.)

౧౦-వ రంగం-సౌధసీమ.

యుషాసుందరి జేరుట.

ఉషా॥ (కన్నీరు దుడుచుచు) హాహాహా (యని మూర్ఛిల్లి లేచి,)

హిందుస్తాని భైరవిరాగం-ఏకతాళం.

హా మనోహర నాకొరకు నీవాంఛవలబడి తెక్కటా యేమిసేయుదు నెందు బోదును । ఎవరి వేడుదూ నక్కటా ॥ హా ॥ గోప శేఖర నిన్ను బాసియు తాపమెటువలె నైతురా పాపిదైనను కంటగించి నీకపగిది జేసిన హా ॥హా॥ వాక్యం॥ హాసుకుమార మారాకార యదువీరా హాహా కాల కింకర సమానభయంకరాకారులైన రాక్షసులెక్కడ మహాసుకుమారుడవైన నీవెక్కడ వారితో పోరాడ నీ కలవియగునా అకటకటా కాదు కాదు కాదు (అని తిరిగిచూచి) అనగనగా నెమ్మొగంబున విన్నదనంబుగదుర మదిరాక్షి వచ్చుచున్నయది హాహా (యని మూర్ఛిల్లును.)

మదిరాక్షి జేరుట.

మది॥ ఉషాయుషాయుషా ఖేదంబువలదు, లే లెమ్ము.

ఉషా॥ (గద్గదికతో) మదిరాక్షీ! సంగ్రామరంగంబు తెరంగెటులగుచువా నెరింగితి వేని నెరింగింపుము.

సరస్వతీ మనోహరిరాగం-ఏకతాళం.

మది॥ ఇందువదన దెల్పెద వినవె నీ సుందరు చరితములను గనవె॥ యిం॥ మందగామినీ డెందములోనగ యానందము పిడనాడి నిగుల గుంద బోకు మందగమన॥యిం॥ వాక్యం॥ రమణీమణి మనసుందరను జూచుచుండ నీ మనోహరుండు కరంబద్భుతంబుగ గరవాలంబు కరంబునం దాల్చి ఝళిపించుచు కరుల మొత్తంబులం గనుంగొని హుమ్మని త్వరపడి పరుగిడు కేసరికిశోరంబుచందంబున నరిబలంబులపై నురికి గిరికొను కోపాటోపంబున కరచరణాద్యవయవంబు లింతింతలుగా ధరబడ నరికినంత హతశేషులగు నక్తంచరులు పారి భయజ్జనకుని మరుగుజొచ్చిన నసురేంద్రుండు భీషణాకారుండై నీ మనోహరునిపై గవిసి నాతనితో పోరి పోరి దన కసాధ్యుండగుట నెరింగి యహిపాశంబులం గట్టి పట్టుకొనిపోయి చెరబెట్టెను.

వసంతరాగం-రూపకతాళం.

ఉషా॥ ఎంతఘోరపువార్తవింటి॥ ఎం॥ ప॥ పతముతో జనకుడు నాకాంతుని చెరనిడెనటనహా॥ ఎంత॥ దయజూచెడివారెవ్వరు! దైవేయుండింత జేసె! భయముగదిరె నామదికిక! ప్రాణమునిలువగజాలదు॥ ఎం॥ (వాక్యం) అలి నా కలనైన మత్ప్రాణేశ్వరుని బాసి నిలువగలనా,

అశ్రుతరాగం-ఏకతాళం.

మది॥ ఇకచాలు ఖేదమెందుకూ! యిందీవరాయతాక్షి॥ ఇక॥ ప॥ శుకవాణి తాళుతాళూ నీకొను మేలుమేలు। అకటా యిటేమిటేలు। సకలాత్ము డేలునేలు॥ ఇక॥ (వాక్యం) అబలా! చింతించవలదు సూరకుండుము.

ఉషా॥ మనోహరా! నీకీఘోరావస్థ సంభవించవలదయెనా అకటకటా దయావిహీనుండగు మాతండ్రి నాగపాశంబులం గట్టినపుడు నీతలిదండ్రులదలచితివో బంధుమిత్రాదుల బిలచితివో పాపిష్ఠినగునన్ను దూరితివో కట్టిడివిధినిదిట్టితివో స్వకృతాపరాధంబుగదాయనిసిట్టుంగొట్టుకొంటివో మనోహరా నీయాపదలువిని నాగుండియలు పగ్గాపక్కలైయవిసి తనువు విడచి ప్రాణంబులుపోవకయుండుటకు కారణంబెయ్యదియోగా తెలియదు గదా సుందరా నీయందంబుం గానియారవిందపరాగారుణనేత్రంబులం గేరు విశాలనేత్రంబులును శరచ్చంద్రచంద్రికలధిక్కరించు ముసిముసినగవుగదురు నెమ్మొగంబును కరికరంబులధిక్కరించు నాజానుబాహార్గళంబును బారలకుమీరు వక్షస్థలంబును కేసరికిశోరవిక్రమంబును మహాపరాక్రమంబును దలంచిన నిలుపోపశక్యమా,

హిందుస్తాని భైరవి-ఏకతాళం.

ఆహాహా విధి ఆరడిజేసె! హా-హా-హా-హా॥ ఆ॥ ప॥ తనసుతనాథుని దండనజేసెడి తండ్రులుగలరెయీ ధారుణిలోపల॥ ఆహా॥ (వాక్యం) ప్రాణేశ్వరా! నన్నుగూడి నీతలిదండ్రులనైన జూడక బంధుమిత్రాదులతో మాటలాడక నాలింగూడక నొప్పులవలంపక దేశంబఖిలసింపక యీయరవిందసాయకునైదవకాండంబు నపహసించు లోచనయుగళంబును హరిశరాసనంబులంగేరు భ్రూవిలాసంబును నవకిసలయంబుల కెనయగు రదచ్ఛదంబును సుధానిధిసరియగు నగుమొగంబును హారినీలరుచి నిచయంబుల నపహసించు నెరికురులును హీరంబులంబోలు రదంబులును కరికుంభికుంభంబుల డంబం

బడంచు కుచకుంభంబులును నల్లచీమలబారు గేరునూగారును సుధారసబిం
దుసందోహంబులుట్టిపడునట్టి వాక్యంబులును రూపయౌవనలావణ్య హావ
భావవివేకవీణాగాననృత్యాభినయాదులను మహాపాశంబులంగట్టుబడి పోవం
జాలక విచారదూరుండగు బాణునిచేపట్టుబడి చెరశాలం జిక్కితివా నా
చక్కనయ్యా,

మది॥ ప్రమదామణీ! విలాపింపవలదు నూరకుండుము.

ఉషా॥ సఖీ! సొగసుకాని బాసి నొంటినుండగలనా?

మనోరంజని రాగం-ఏకతాళం.

మది॥ చాలూయీఖేదమూ। లలనామణి వలదిక॥ చా॥ ప॥ బాలా గుణ
జాలా। యీలీలా। వగచినఫలమేమిక॥ చా॥ (వాక్యం) తరుణీమణీ!
నిన్ను గోరివచ్చినందు కావన్నెకాని కిన్ని యవస్థలు సంభవించె, నీవేమి
జేయగలవు యీపరమేష్ఠి వ్రాసినవ్రాలు దప్పింప నెవరివశము రా రమ్ము
పోదము లెమ్ము.

౧౧-వ రంగం—చెరశాలసీను.

అనిరుద్ధుడు జేపట.

హిందుస్తాని భైరవిరాగం-ఏకతాళం.

అని॥ ఆతరుణీమణీ ముఖకమలము నేనే తెరగునజూతు। పాతకుడగు విధి
పాపమనక యెడబాపెను హా-హా-హా-హ॥ ఆత॥ కుసుమశరుడు విరిక
లలనేయ। వశముగాదా యీహా-హా-హా-హా॥ ఆ॥ (వాక్యం) ఆహా
యింతయవస్థ జెందినను యింతిపై భ్రాంతి దీరకయున్నదిగదా యాతురం
గనేత్రి ప్రథమసంగమంబున బెనంగునప్పుడు కన్నులుమూసినంతనిలువక
రెప్పలల్లార్చుచు ముసిముసినగవునగుచు కసరుచు వాతఘాతంబున నిట్టు
టుగొట్టుకాడు దీపకళిక తెరంగున కటితటంబు నటియింప నోపంజాలక
తహతహపడు యాకన్నెమిన్న చిన్నెలెన్న మనంబునకు ఘనంబగు య
నురాగంబు గలుగుచున్నదిగదా హా,

సీ॥ ఏయింతిగుణకథల్ ప్రౌఢ్ధువర్ణించి యానని విందునహర్నిశంబు।
యేచానమధురవాచారసస్థితి నేనని యెంతునహర్నిశంబు।
యేలేమలావణ్యమెన్నతరముగాక యానని జూతునహర్నిశంబు।
యేమధురాధరీయింగితవైఖరుల్ యానని బొగడుదహర్నిశంబు।

దలచితమిమించిభ్రమియించి తల్లడించి। నిలచిమది నెంచి నెమ్మదినిగ్ర్ప యించి। నామనోహరి కాయవాఙ్మానసముల। ధ్యానమొనరింతు సద్ర్భద్ధ మానసమునా॥ మరియు,

సీ॥ శ్రీమించునగవుచే చెన్నొందు నెమ్మోము నేయింతికిదనర్చునిజ్జగమున।
కువలయంబులసిరుల్ గొనుసమదృష్టులు నేయింతికిదనర్చునిజ్జగమున।
సుధలొల్కుకొందళ్ళు మృదువైనకెమ్మోవి యేయింతికిదనర్చునిజ్జగమున।
స్మరశరాసనములసఃమమలొకనుబొమ లేయింతికిదనర్చునిజ్జగమున।
లలితనిటలంబు బాలేందునసుకరించు। గబ్బిగుబ్బలయమ్మ గుబ్బలుల దెగడు। యూరుమదకరికరముల దూరనాడు। నట్టిసతినెంతుస్మరియింతు ననుదినంబు॥ (వాక్యం) ఆహాహా మరువురాదుగదా?

గీ॥ కలికిముద్దులగుమ్మ బంగారుబొమ్మ। యింతిపూబంతి రతనాలదొంతి మదను। దంతినెడబాసి నిలుపోపతరముగాదు। యేమిసేయుదు నిపుడు నే నెందుబోదు॥

ఝ్యాండుస్లైల్-ఏకతాళం.

ఔనౌనోయా సుదతినిబొగడగ తరమౌనా॥ పల్లవి॥ తరమా సరసిజముఖి మరుదురముబొగడ తరమా॥ ఔ॥ (వాక్యం) వొక్కనాడా చక్కెరబొమ్మ ముకురంబు ముందరనిడుకొని యలుకలుదువ్వి పాపటదీర్చి ముచ్చటముడివైచి మిగిలినకుంతలంబులు జెడవైచి యాముడిచుట్టుజుట్టి బిగగట్టి దానిపై నరవిరి మంజరిజుట్టి తిలకంబు బెట్టుచున్నంత నితాంతసంతసంబున యేను వెనుకకుదిరిగి పద్మకోశార్థపతాక సంయోగహస్తంబులచే భావంబుజూపిన దిగ్గునలేచి బిగ్గరకౌగలించిన యాచక్రస్తనిపై కూరిమి నోలలాడుచున్నదిగదా,

గీ॥ కన్నురెప్పలడ్డంబైన కలికిబాసి। నొక్కయేడాయనని మదినూహజేతు। నట్టిప్రియురాలినెడబాసి యతనుగాసి। జెందనాయనువిధికి నేమందునహహా॥ (వాక్యం) మరియు హరినీలరుచి నిచయంబుల నపహసించు నొయ్యారపుజారుకొప్పును చిగురువిలుకాని మేనమామకెనయగు నగుమొగంబును గిరుక్కునదిరుగునెడల ఘళుక్కుమను బేడిశల ధిక్కరించు బెళుకుకనుంగవలును నిగనిగయను పగడంబులవగదెగడు జిగిమోవియు

నుంగలిగి నాకన్నులకు గట్టినట్లగుపడుచున్నదిగాని యుద్ధములోని లిబ్బి
వగిది చేతికబ్బదుగదా హా,

ఉ॥ లజ్జితనేత్రపద్మరుచి లాశ్యములక్షణ భ్రమియింపజేసినా। పజ్జవసించివాజ్ఞ
ధుర భావరసజ్ఞతజూపి మోహపుం। రజ్జులగట్టియీపదిగి రవ్వలజేసితివే
మిసేతుహా। కజ్జలనేత్రిప్రేమ ననుగావవెకోపము చాలుసుందరీ॥

(అనిభ్రమగొని కౌగిలింపంబోయి) వాక్యం॥ ఆహా యిదేమన్యాయము మ
నస్సు పరిభ్రమించెనేమొ నందుకే యీప్రలాపాధులు కలుగుచున్నవి
గదా యికనేమిసేతు మరేమిదో చదు,

గీ॥ మునుపు రేయివేళ ముద్దులగుమ్మనా। చెక్కునొక్కి మోవి చెనకిబిగియ।
కౌగిలించిమించి కంజాస్త్రిపోరున। తృప్తిజెందిమదికి తృప్తిజేసె॥

వాక్యం॥ మరియునొక్కనాడు నాథా! వెనుతియ్యకుమటంచునంటిన గంధ
సాయకుండాడించు జంత్రంబుపగిది కీల్జడనటింప నల్లిబిల్లిగ నల్లుకొనిన
మల్లియవల్లరుల తెరంగున తనువల్లికలు బాహువల్లికలచే సకట్టా వికి
టంబుగజుట్టి బిగియ గాఢాలింగనంబు జేయుసమల మణిహారవల్లరుల
దెగి ఝల్లుఝల్లున విరులవానగురియుచుగిట ముత్తియంబులుగాల నసమ
శరుండను జగజ్జట్టిమ్రోయించు బిరుదుడిండిమంబుంగి గళరవఘుమఘుమ
త్కారంబుచెలంగ కందర్పదేవతా నిస్తాగరిష్టమైన తెరంగున నరమో
డ్పుకన్నుదోయి పొలుపుమిగుల క్షీరవారాసిగారాబుపట్టికిబుట్టిన దిట్ట
రికి పట్టాభిషేకంబు జేయించుపగిది శ్రమభవఘర్మబిందుసందోహంబులు
వెలయ పేర్చినుత్సాహంబున సురతసుఖంబొసగ్ఁనాటి సౌఖ్యము లెం
చిన నిలువతరమా,

గీ॥ పడతినామయురముపై బరుండునుగాని। సంతసించి విరులపాన్పుమీద
నెట్టికేలకైన నిదురింపజాలని। సుందరాంగి నెప్పుడు జూతునొక్కొ॥

వాక్యం॥ యికనేమిసేతు యాసుందరాంగి నెటులజూతు,

గీ॥ కనులుజూడగోరు కలికిసోయగమును। కరముతెప్పనుగోరు కౌగిలింప।
యధరమెపుడుగోరునల వేణియధరంబు। మనము రేయిబగలుమగువగోరు

వాక్యం॥ మందగమన నెడబాసి మందానిలునిచేతం జిక్కితిగదా కందర్పు
డేమిజేయుగలడో.

గీ॥ మరియునొక్కనాడు మానినిశయ్యపై । కపటనిదురబూవగడగిరేను ।
చెక్కునొక్కి మోవిచిరుకాటులుంచిన। కనులువిచ్చిమెచ్చికసరుకొనిరు॥
వాక్యం॥ అదుగదుగదుగో.

గీ॥ కమ్మవిలుతుడు సుమసాయకమ్ములేయ। తెమ్మెరలుడాయ గండుతుమ్మెదలుమ్రోయ । కోవెలలుగూయగా మదిగుందనాయ । నేమిసేయుదు ప్రియసఖి నెట్లుజూతు॥ వాక్యం॥ నిదియునుంగాక మరియు నొక్కనాడు,

గీ॥ కేలుకేలునగీలించి కేలిజేసి । రారనామనోహరయని రాజవదన।
విగులసెయ్యకునదార్చి మరునికేళి।గూడివేడుకనల్పె నక్కోమలాంగి॥
వాక్యం॥ మదికేమిదోచదు ప్రొద్దుబోదు నిలువతరము గాదు నిద్దురరాదు యాముద్దులగుమ్మవద్దజేరి యొద్దికతో హద్దుమీరి ముద్దులిచ్చుచు సారెసారెకు మారుపోరుజేయవలదా పోవలదా (అని పోవంబోవు) అవురౌరా నాగపాశంబులం గట్టుబడి చెరశాలలో జిక్కినటులున్నది హా నిమ్ము దైవవిధికే నేమిజేయుంగల యీ గదిలోని కరిగెద.

అని నిష్క్రమించుట.

౧౨-వ రంగం సభామంటపసీను.

శ్రీకృష్ణబలభద్రప్రద్యుమ్నసాత్యకియుద్ధవసాంబాదులు జేరుట.

కృష్ణు॥ బలదేవా! మన యనిరుద్ధుని సమాచారంబు దెలిసెనా.

బల॥ కృష్ణా యనిరుద్ధుని సమాచారంబు దెలియక నేటికి నాలుగు నెలలాయెను.

ప్రద్యు॥ తండ్రీ! యనిరుద్ధునన్వేషించుటకై చారులననేక దేశంబుల కనిపితిగాని యిదివరకు నాకుమారుని జాడ దెలియుటలేదు.

సాత్య॥ కృష్ణా నీ కరుణగలిగియుండిన నీ మనుమనికి నెట్టి హాని సేరదు అతడే రాగలడు సంశయింపనేల.

సాంబు॥ తండ్రీ పినతండ్రిగారి పలుకు లుచితంబులు నీకరుణగల్గిన నతండు పెండ్లికొడుకై రాగలడు. (భటుడు జేరుట.)

భటు॥ యదువల్లభా! మునితల్లజుండగు నారదుం డరుదెంచి దనరాక మీకెరింగింపుమని నన్నని చె.

కృష్ణు॥ దౌవారికా యక్కమలాసన నందనుం దోడ్కొనిరమ్ము పొమ్ము.

భటు॥ చిత్తము చిత్తము [అనిపోయితిరిగివచ్చి.] కృష్ణా నారదుండువచ్చుచున్న

వాడు. అందరు లేచి నిలుచుట.

నారదుండు చేరుట.

బ్యాండుతరజ్ పదం- ఏకతాళం.

నార॥ రామ రామ రాఘవా। రఘుకులేశ బ్రోవరా॥ రా॥ రామహా। రఘురామ రిపుభీమా। గుణధామా। సోమవిజిత సురుచిరముఖ ॥ రా॥

వాక్యం॥ నారాయణ.

బ్యాండుతరజ్ పదం ఏకతాళం.

కృష్ణు॥ వందనం బ్రహ్మ నందనాయి తె। వందనం వందనం అనంతం బ్రహ్మానందమాయ॥ వం॥ మునివరా సురవరా। సురగరుడోరగవందిత॥ వం॥

నార॥ కృష్ణా నీకు శుభమగుగాక యీ మహోన్నత రత్నఖచిత తపయాసనంబున నివసింపుము.

కృష్ణు॥ కమలభవాత్మజా మీరీచామీకరాసనంబున వసియింపుడు.

(అని అందరు వసియించుట.)

నార॥ పురుషోత్తమా! నిన్ను నీసభను జూచినంతనే నా కన్నులకు పెను పండువయ్యె ఆహా యేమిసభ శహబాసు.

కృష్ణు॥ వైణికోత్తమా! మీదర్శనంబున యేను ధన్యుండనైతి మజ్జన్మంబు పావనంబయ్యె నరి, యేమైన వింతలుగలవేని నెరింగింపుడు.

పార్సితరజ్-ఏకతాళం.

నార॥ నందనందనా నతభక్తచందనా। గోవిందా మునిబృందసంస్తుత మందరాధరా॥ నం॥ యిందిరానాథా। వసుంధరానాథా। బాలేందుధర బ్రహ్మాదినుతపద పంకజోదరా॥ నం ॥

వాక్యం॥ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ (యని గానధ్యానంబులు గావించి) కృష్ణా! నీవు లోకారాధ్యుండవుగాన నీవెరుంగని సమాచారంబు లీపదు నాలుగు భువనంబులలోనంగలవా మరియు నీవెఱింగియు నెఱుఁగనివాని తెరంగున నన్నెరింగింపుమని పల్కితివి వినుము, నీనంగసనందనుండు బలినందననందనకై బాణునిచే పట్టుబడి శోణపురంబున చెరశాలలో నున్నవాడు గాన యీ దోషాచరుని ప్రచండ బాణంబుల దండంబులు

ఖండించి నీమనుమని విడిపించి జగంబులకు మేలుఁజేయుము, ముర
హరా! యిక నేసరిగెద, నారాయణ నారాయణ నారాయణా.

(అని నారదుండు నిష్క్రమించుట.)

కృష్ణు॥ (అరుణాక్షుండై) సీరపాణీ ప్రద్యుమ్నసాత్యకీసాంబాదులార నా
రదు వచనంబులు వింటిరా బాణాసురుండు మదంబున కన్నులు గాన
రాక మనయనిరుద్ధుం బట్టి చెరబెట్టెనట సరి, చతురంగబలంబులంగూడి
మీరందరు ముందర జని బాణునగరంబు ముట్టడించుడు నేను రథా
రూఢుండనై వచ్చెద పొండు.

ప్రద్యు॥ చిత్తము చిత్తమట్లే కావించెద. (అందరు నిష్క్రమించుట.)

౧౩-వ రంగం సభామంటపనీక.

బాణుడు బలుడు కూపకర్ణుడు కుంభాండాదులు చేరుట.

బాణు॥ వాక్యం॥ మంత్రివరులార! యేననిరుద్ధుని నాగపాశబద్ధుం గావించి
చెరశాలలో నుంచిన సమాచారం బాసాంతముగ నారదునివలన విని
కంసారాతి చతురంగబలసహితుండై మన్పైకి వచ్చుచున్నవాడట గాన
శత్రువులేసమయంబున సాహసించి విజృంభించెదరో జాగ్రతగల్గియుండ
వలయు.

కూప॥ (కోపముతో) శర్వరీచరేంద్రా యాదవులా యాదవులు మనమీఁకె
దండెత్తివచ్చెదరా హెహ్హెహ్హెహ్హె యాదవులా వచ్చెదగాక వచ్చి
రేని కిలికిలసమానంబగు నుదీయశూలంబులకలులే సెద సిద్ధ పరుస్తే
చింతింపవలయునా.

కుంభా॥ యాతుధానేశ్వరా యేనొకసమాధానంబు చెప్పెద నాకుఁజేటునుము
పినాకపాణి బలికిన పలుకుల తెరంగును ధ్వజంబు నిరాధారముగ విరిగి
నేలంగూలుటయు ననిరుద్ధుండు నాగపాశబద్ధుండగుటయు యదుబలం
బులు దండెత్తివచ్చుటయు మననగరిలో ననేకమహోత్పాతంబులు
సంభవించుటయుం జూడ శ్రీకృష్ణునితో సంధిఁజేయుటయే మేలని
తోచుచున్నది.

బలు॥ (కోపముతో) కృష్ణుండు ద్వాదశాక్షౌహిణీబలసహితుండై వచ్చిన
నేమి శంకరుండు బలికిన పలుకులకేమి కుంభాండా నీకీపిరికితనం బెట్లు
సంభవించె రాక్షసవంశసంభూతుండవై యాసాధముల విక్రమాకారం

బులం జూచి భయభ్రాంతుండవై శర్వరీనాథున కధైర్యంబు లుపదే శింపుచున్నావు చాలుచాలుచాలు యిక నీ యాలాపంబులు చాలింపుము నీబోటి యుర్వులులిచ్చట లేరు నూరకుండుము యేను కోపించి సుద్దండగదాదండంబు నవలీల కేలందాల్చి నార్చి పేర్చి హుమ్మని కరి తురగశ్యందన కాల్బలాదులపై కురికి గిరిశాను కోపాటోపంబున గద గిరగిరం ద్రిప్పుచు కృష్ణునిపై కురికి తురంగంబుల దునిమి సారథిం గీటడంగించి పతాకంబు ధరం దొరంగించి శరశరాసనంబుల నుగ్గునూచంబులు గావించి బారదోలి సాత్యకిప్రద్యుమ్న అక్రూరగదసాంబసునందన బలభద్రాదుల నేలంబడవైచి జయంబు చేకొనియెద నింతపనికై చింతింపనలయునా హాం శౌర్యధైర్యస్థైర్యగాంభీర్యంబుల నవలోకింపుడు.

కుంభా॥ రాక్షసేంద్ర పిరికిమాటలు వినక కృష్ణునితో సంధిజేయుము నీకు మేలగు నిందుకు సందియంబులేదు.

బాణు॥ (కోపముతో) నీమాటలు వినజాల వినుము రవిసుధాకరులు గతిదప్పిన తారలు ఘల్లుఘల్లున రాలిన వారిధుల నింకిన హుతవహుండు శైత్యంబువహించిన కులపర్వతంబు కుమ్మరిసారెవగిది దిర్గిరం దిరిగిన కృష్ణునితో సంధిజేయుగలనా ముసలముద్గరపరశుపట్టిసతోమరభిండివాలాద్యాయుధంబులం దాల్చిన కరసహస్రంబుల కంసారిదివిసటుల కృష్ణబలభద్రసాత్యకి గదసాంబ అక్రూరాదుల గీటడంచి వచ్చెద నూరకుండుము (అని తిరిగిచూచి) యిదియేమహాశ్చర్యం భయభ్రాంతులై భటులు వచ్చుచున్నారు కారణం బేమొ.

(అనునప్పుడు భటులు చేరుట.)

బ్యాండుమతరజ్ రాగం—ఏకతాళం.

భటు॥ కర్బురానాథా వినుమా నిర్భయంబుతోడావచ్చి । గర్వములు బగులజేయు నార్భాటంబులం। దుర్భరామహాకోటజెరచి కర్బురేశ్వరుల జంపి । కర్బురా సౌధాములెల్ల గాల్చివేసిరోకా । హాహాహాహా ॥

వాక్యం॥ యనేకరక్షోవీరుల జక్కాడి పురంబునన్నలుదెసల నాక్రమించిరి.

బాణు॥ మహేశా గూపకర్ణా కుంభాండా విరూపలనేకు లనేకసైన్యంబులతోచని యదువీరుల జక్కాడి రండుపొండు నాయుంబువలదు యేను పిదప వచ్చెద. (అని అందరు నిష్క్రమించుట.)

౧౪-వ రంగం—సౌధసీమ.

ఉషాసుందరి చేరుట.

ఉషా॥ హా ప్రాణేశ్వరా ! నిన్నెడబాసి వనటఁ జెందనాయెగదా యికనేమి సేతు,

హిందుస్థాని భైరవిరాగం-ఏకతాళం.

ప్రాణనాయక నిన్నుబాసి నిలువజాలలేరా। రావా దేరా॥ప॥ ప॥
ప్రాణదానము జేయు వేమిరా నాపాలి దైవము బ్రోవవేమిరా । సూనాశుగుని క్రూ
ర్వ్యాబాణాములకు నిల్వలేరా। రావా దేరా॥ ప్రాణ ॥ సొంపు పూవిల్తుఁడు యింత
జేసెరా। ఆహా। గోపాశేఖర యేమిసేతురా। శ్రీపాతినిను వేగా కాపాడిరక్షిం
చురారా। కోపామేరా॥ ప్రాణ॥

వాక్యం॥ హా మనోనాయకా! నేనేమిసేతు అకటకటా (అని విచారించి) యికనిలువజాల గదిలోనికరిగి పరుండెద (అనితిరిగిచూచి)

సీ॥ ప్రాణనాథుడు లేమిపడకింటిలోనికి నేగిన భుగులగు నేమిసేతు।
దైతుడిచ్చుటలేమి దర్పణంబును జూడ నిచ్చజనింపదికేమిసేతు।
సరసాన్నపానముల్ చవిజూడ గోరితే నింపుఘటింపదికేమిసేతు।
మణిమయభూషలు మైధరించెదనంటె నిష్టంబుగాదికనేమిసేతు।
ముంగురులు దువ్వి వింతగాముడిచికొనుము। మంజులములెట్టిన తొనంటు మ
నసురాదు। దగినతోడవ్వులుగాంచితే ధైర్యమెసలు। నేమిగోనదు మదికి
మందేమి సేతు॥ (వాక్యం) మరియు,

ఉ॥ రారమనోహరాయనిన రవ్వలబెట్టుచు గేలిసేయుచున్।
పోరకిరాతకాయనిన పొంగుచు మైబడి కౌగిలించుచున్।
లేరమనోజరూపయన లేచియుదిగ్గున శయ్యనెగ్గుచున్।
లౌరనినుంరతింగలయు లాభమదేమన గూడుదెన్నడో॥

సీ॥ వనజాక్షనను జేరవద్దురాయనినంత విరిశయ్యపై జేరిసరసమాడు।
సరసమాడకునింక చాలుపోపొమ్మన్న కిలకిలనవ్వి నాకెంగేలుబట్టు।
కేలుబట్టియునన్ను గేలిజేయకుమన్న బిగియకౌగిటజేర్చి పెదవినొక్కు।
మోవియానుటనీకు భావ్యంబుగాదన్న వింతగానను గిలిగింతసేయు।
నాగడము జేయవలదన్న నలరువిల్తు। సదసమున కేలు వైచిన సన్నుతించు

అపుర బాగాయ లెమ్మన్న నతను కేళి। నేలిబతినూలి యురము పై వ్రాల్ప
నహహా॥

సీ॥ కెమ్మోవి యాను చుకమ్మని వా తెర సలుగంటులొనరించిబతిమిలాడు।
బిగియకౌగిటజేర్చి పొగిలితివోయని సురతిగ్గై కొనిఘూలిసోకివిసరు।
గురుకుచంబుల గ్రుమ్మి గోరునా టెనటంచు ఫుసుగుకుంకుమ పూసి ప్రోవు
తడవు గారతి నేలి బడలితివోయని తొటల పై నిడుకొనితుపినుని ప్రుసు। నన్ను
చానను బాయవలదని మేన మేను। జేర్చి లాలించి ముద్దాడి చంద్రవదన।
నిన్ను కలనైన నెడ బాసి నిలువజాల। నంపినంచియుంను ప్రియుని నేగాంచు
టెపుడో॥ (వాక్యం) మరియు నొక్కనాడు,

సీ॥ ననుగూడి నీమనోనాయకి నెడ బాసి యుంటె వేయునిన దాకంటగించు।
ననుజేరి తలిదండ్రినైన దల్పవటన్న ననుసురని చాలకి సరుకొనును।
ననునేలి మిత్రులనరయకుంటివటన్న కినుకరెట్టి పచాకసులు పెరచు।
ననుజూచినది మొదల్ నగరి బాసితివన్న హుమ్మనిరవములనొత్తు పెదవి
యట్టికినుకనుగని వేడినంత కనుల। భాష్పములు గ్రమ్మ హాయని పైకిజూచి
తరుణినినుగోరినందుకు తగు నెయిట్టి। కఠినములుబల్కితంచు బాకలక
బారు॥ (వాక్యం) మరియు,

గీ॥ కలికిరమ్మని ముద్దాడి గారవించి। వగల చేలించి తమిమించి సొగసుగాంచి
మరుని క్రీడల దేలించి మమతమించి। నట్టి ప్రాణేశు బాసి నేనెట్టులుందు।

క॥ సరసిజముఖి గారమ్మని। సరసవచనరచననిపుణ చాతురిదసరన్।
పరిపరివిధముల నెమ్మది। గరగించెటిసొగసుకాని కన్గొను టెపుడో॥

వాక్యం॥ మరియు,

క॥ బిగికౌగిలించి హుమ్మని। జిగివాతెర తేనెలాని చిరునవ్వొలయన్।
నగినగుమని బతిమాలిన। వగకానిగుణంబు లెంచి వశమేనిలుపన్॥

చ॥ పలుకవ చేల నేకలికి పంకజలోచన ముద్దుగుమ్మనీ।
యలుకలుచాలుచాలు ననునారడిబెట్టక రమ్మటంచుదా।
కలకలనవ్వి మారుశరఘాతలకోర్వగ జాలనంచునన్।
బలిమిని బట్టిలాగి దనపక్కకుజేర్చిన దెన్నడక్కనా॥

వాక్యం॥ అపురారా మజ్జనమొంత జేసె మరియు బతివ్రతధర్మంబుల నీ
గలిపి కాపురంబుపిటిబుచ్చి భర్తనువంచించి బంధుమిత్రాదులు రోయ

సుధాకరుండగులుకొని మహామోహంబునరజని చిన్నిగారాబుకోమా
రుంగనిన బృహస్పతి దనభార్యయగు తారనుపరిగ్రహించక విసర్జించెనా
వాలి బలాత్కారంబుగబట్టుకొని కోమారుంగనివిడచిపుచ్చిన రావణుం
డు మందోదరినివిడనాడెనా సురేంద్రుండు మారునికరుసు విరిశర పరం
పరలకోర్వంజాలక నర్థరాత్రంబునజని కుక్కుటాకృతిగైకొని కొక్కొ
రొకోయనినదివిని జడధారిరాయుడు ప్రాతఃకాలం బాయనని చనిన
వానిగృహంబునందూరి యాబిత్తరిని చిత్తజుకేళిం జెల్చినదెరింగి యు
హల్యను శతక్రతునిశపియించి బిదపచేపట్టలేదా యట్టిబెట్టిదంబగుతప్పి
దంబు మావలననేమైనంగలదా ఆహా ప్రియుడు మరుపురాడుగదా?

సీ॥ జలజాక్షి రమ్మనికలకలనవ్వుచు వింతగామాటాడుగొంత సేపు।
పడతినాయురముపైబవ్వళింపవెయని వింతగాబతిమాలుగొంత సేపు।
తొడలపైశయనించితడవాయననిపల్కి వింతగానను వేడుగొంత సేపు।
వెడవిల్తుడదేవచ్చెరుఖుడియకుమనిపల్కి వింతగా బెదరించుగొంత సేపు।
బాలజాగేల ననునేలవేలలీల। గోలతసమేల నేతాళజాలననుచు।
రతిపతిక్రీడదా నతిరుతుక మొదవ। వింతగాసల్పుమదివోచు కొంత సేపు॥

వాక్యం॥ రసికశిఖామణీ! నీసరసనల్లాపంబులక్షాదలంచిన నిలునతరమా సతి
కిపతియేగతిగదా పర్వతాగ్రంబున వికసించు కుసుమంబుల చందంబున
పతిలేనిసతిజన్మంబు నిష్ఫలంబదియెట్లనిన,

సీ॥ పతిసేనజేసెడిపద్మాయతాక్షుల పుణ్యంబులింతనిబొగడరాదు।
పతిదయగాంచినభామామణులమహా భోగంబులింతనిబొగడరాదు।
పతియెదైవంబనినతిభక్తిగొల్చిన మగువలపుణ్యంబుబొగడరాదు।
పతికిన్కగాంచినపాపపుయువతుల వగపులింతింతనిబొగడరాదు।
గానసుఖముభోగంబు సన్మానపతుల। సంపదలుపేరుకలు మహాసొంపు
నింపు।సర్వసౌఖ్యాస్పదమె పతిచరణసేవ। పుడమిపైబుట్టి దనరారువడతు
లకును॥ (వాక్యం) మరియును,

సీ॥ పతిశయ్యవిడుచుటెప్రాణంబువిడుచుట లబ్జదళాక్షులకనియుండదు!
పతిగారవించుటెప్రాణంబుగాంచుట లబ్జదళాక్షులకనియుండదు।
పతిదయగల్లశ్రీపతిదయగల్గుటే యబ్జదళాక్షులకనియుండదు।
పతికిన్కయేపూర్వపాపపురూపంబు యబ్జదళాక్షులకనియుండదు।

గానపతికృపగల్గిన చానలకును | గల్గుసంతోషసుఖములు గణనసేయ |
తరమెపతి నెడబాసిన తరుణులకును | గలుగుఖేదవిచారంబు దలపదరమె ||

వాక్యం|| మరియు,

సీ|| పతినికన్నులనిండ హితవుగా నేప్రొద్దు గనుగొనువనితయే కాంతసుమ్ము |
ప్రాణేశుతోగూడి పకపకనవ్వుచు వింతగానున్న దే కాంతసుమ్ము |
వగకానియురముపై బిగిగుబ్బలొరయగా కౌగిలించినయదె కాంతసుమ్ము |
మదిముదంబునప్రియునధరంబుగ్రోలుచు కలకాలమున్న దె కాంతసుమ్ము |
పక్ష్మలముల చెరక్షింపబడినయట్టి | యక్షులవితానమున పతిననుసరించి |
తనువుగల్గిన యన్నాళ్ళదనుకవిభుని | గలసిమెలసినయట్టి దే కాంతసుమ్ము ||

వాక్యం|| మరియును,

సీ|| వయసునురూపంబువనితవల్లభులకు నొక్కచందంబునై యుండవలయు |
సతతంబుహితవుననతులితమోహంబులొక్కచందంబునై యుండవలయు
జాతిప్రమాణలక్షణచారుశీలంబులొక్కచందంబునై యుండవలయు |
రతిరాజశాస్త్రసంగతులందు గతులందు నొక్కచందంబునై యుండవలయు
గానమందును వినయనిధానమందు | మానమందును నిర్మలజ్ఞానమందు |
పూర్వపుణ్యావశంబున బొసగియున్న | వారిజన్మంబె జన్మమీ వసుధయందు ||

వాక్యం|| మరియు నిట్లుగాక,

క|| పతిపతులు జగములోపల | రతిపతిక్రీడలనుసొక్కి రంజిలగనుచున్ |
పతియక్కడ నేనిక్కడ | వెతజెందగనాయె దైవవిధికేమందున్ ||

వాక్యం|| మనోహరా! నీవొక్కనాడతిప్రమదంబున మోహసమ్మోహసేయునప్పుడు నాతెరరదంబులనొత్తి నును చెక్కుల చిరుగోటికత్తుల మొత్తంబులంజేరి మోవియానినంత నేను మహోల్లాసంబున బడగునడుముగడగడవడక జీమూతపటలంబు చంద్రబింబంబుం గప్పుపగిది గొప్పనగుకొప్పువిడి నెరికురులు గుప్పుగుప్పున ముఖసరోజంబునంగప్పుకొన హారవల్లరులసియాడ సురోజంబులు ఘుమఘుమలాడ హుమ్మని పైకొని సుపరిసురతంబొనర్చుతరి నాసికాగ్రంబున ఫాలతలంబున కపోలఫలకంబున శ్రమజలకణంబులొలుక కను రెప్ప వేయక తప్పక చూచి చూచి తలయూచినంత నేను బింకంబగు గబ్బిగుబ్బలకసిదీర యురంబున హుమ్మని గ్రుమ్మి యిరుమేను లొక్కటి యగునటుల బిగ్గ కౌగిలించి యధరామృ

వచ్చిన పక్కననగి గిరుక్కున దిరిగి నవలమొగంబైన యేనెరిగి మిగుల చింతాభరంబున నసమశరుసంగరంబు జాలించి మారుమాటాడక మొగంబువంచుకొనియున్న నన్నూరడించి పుండరీకసాయకు భండనంబున నేలి తృప్తియొనర్చినట్టి నీసరససల్లాపంబులు దలంచిన తాలిమి దూలి మనంబున ఘనంబగు పరితాపంబు గలుగుచున్నదిగదా హా మరియు,

సీ॥ అభ్యంగనమొనర్చినలరుచుజవ్వాజి చేనంటిపెన్నెరుల్ చిక్కుదీసి। ధళధళలనుమించుజిలుగుబుటేదారు రంగుదువ్వలువొంటికొంగుగట్టి। గబ్బిగుబ్బలకొంగుగప్పికందమ్ముల కజ్జలంబతిహాయిగాన మర్చి। సోమునిసరివచ్చుమోమునవింతగా సుందరంబగునుదుబిందమర్చి। కేళిసదనకవాటంబునోరజేసి । సరససాంబ్రాణిధూపంబు మరుదివాణ। మునకునిచ్చునప్పుడువచ్చిమోవియాని । మారుపోరొనర్చినవాని మరువదరమె॥ వాక్యం॥ నిదియునుంగాక (యని ఆలోచించి) శ్రీకృష్ణాగమనంబు మత్ప్రాణేశ్వరునకు నెరింగించుటకై యుత్తరంబుగొని చని నా ప్రియసఖియగు మదిరాక్షి యింకను రాదయ్యె కారణంబేమొ తెలియదాయె (అని తిరిగిచూచి) అల్లదిగో ప్రాణసఖియగు చిత్రరేఖ దరహాసంబు దీపింపవచ్చుచున్నది.

చిత్రరేఖ జేరుట.

చిత్ర॥ వాక్యం॥ మదవతీ తీరని చింతాభరంబు వలదు.
ఉషా॥ వాక్యం॥ మరచెదనటన్న మరుపురాదికేమి సేతున్నే.

జంఝూటిరాగం—రూపకతాళం.

చిత్ర॥ మదవతీ । మేలువార్తదెలిపెదవినవె ఓ॥మ॥ యదుసింహులుముదముదవగ కదనంబునకేతెంచిరి ఓ॥మ॥

వాక్యం॥ నీకింత చింతయేల వినుము ద్వారకాధిపతి బలయుతుండై కృష్ణుండువచ్చి మననగరింబ్రవేశించి సరిత్సరోవరములం బూడ్చి యారామంబులు బెరికి యంత్రంబులుమనిమి వప్రప్రాకారంబులుద్రొబ్బి యుద్ధస్థానంబులు చెరచి గోపురంబులుగాల్చి సౌధభవనంబులం బ్రొకి కవాటంబులు విరచి యామినీచరుల ననేకుల నేలంగూల్చి ననేకప్రకారంబులగు ఘోరకృత్యంబులు గావించుచు పురంబు నిరోధించి ప్రస్థాయ

కాలజీమూతఘర్జనంబుల పగిది యార్పుల నింగి బగుల మహోగ్రా
గ్రహసమగ్రమూర్తులై మారులేని పరాక్రమంబున విజృంభించిన.

ఉషా॥ వాక్యం॥ మదవతీ బిదపనేమయ్యె.

చిత్ర॥ వాక్యం॥ వినుము బాణుండు పేరోలగంబుననున్నసమయంబున పుర
రక్షకులగు రాక్షసవీరు లరుదెంచి యీసమాచారంబు భవజ్జనకున
కెరిఁగించిన కనలి కటకటంబడి కటంబులదర హుమ్మని రణభేరివ్రేయిం
చిన బుడమి కుమ్మరిసారెపగిది దిర్దిరం దిరిగె సముద్రంబులు బోరలె
నుడుగణంబులు ఝల్లుఝల్లున రాలె మేఘంబులు దూలె కులపర్వతం
బులు వడవడవడంకె సురయక్షకిన్నరకింపురుషాదుల గుండియలుబగిలె
పాతాళంబు ఘూర్ణిల్లె దిక్కులవిసె విమానంబులు దూలె.

ఉషా॥ తర్వాత తర్వాత.

చిత్ర॥ వాక్యం॥ బాణుండు సమరసన్నాహంబుదనర ననేకమణిభూషణభూ
షితుండై దనసహస్రకరంబుల నాయుధశ్రేణులు వెలయ నాహవం
బున కరుగునప్పుడు.

ఉషా॥ శ్రీకృష్ణాదుల మార్కొనుటకై సైన్యసమేతంబుగ బాణుండొక్క
రుండరిగెనా.

చిత్ర॥ వాక్యం॥ వృషభేంద్రు నెక్కి భూతగణసమేతుండై శంకరుండాబాణు
నకు సహాయంబుగ నరిగె నట్లరిగి ప్రతిపక్షులం దాకిన తుములసంగరం
బయ్యె నందు రథంబులు రథంబులును గజంబులు గజంబులును హ
యంబులు హయంబులును కాల్బలంబులు కాల్బలంబులును పోరొనర్చు
చుండ ధరణీపరాగంబు తపనబింబంబుం గప్పినయంధకారబంధురంబయ్యె
నప్పుడు దునిసిపడియెడి కరిహరినరనికాయంబుల కాయంబుల గాయం
బుల వెంబడి బడిబడి వెడలెడి రుధిరప్రవాహంబు మేదోమస్తిష్కపం
కంబై నయ్యంధకారంబు విరిసిన.

ఉషా॥ వాక్యం॥ పిదప సమరంబెట్లయ్యెనో వినగోరెద వివరింపుము.

చిత్ర॥ వాక్యం॥ మురహరుండు పురహరుండును మారుండును కుమారుండు
ను బలభద్రుండు కుంభాండకూపకర్ణులును బలుండు సాంబుండును సా
త్యకియు బాణుండును మరియు ననేకుల కనేకరథికులు దలపడిపోరు
ప్పుడు సురగరుడగంధర్వకిన్నర పన్నగాదులు విమానరూఢులై నవలో

కింపుచుండ కృష్ణుండార్చి పేర్చి శార్ఙ్గశరాసన నిస్త్రింశ వివిధాయుధంబుల వేడిమి చూపిన నిలువంజాలక ప్రమదగుహ్యకశాకినీఢాకినీ నిశాచరాది సైన్యంబులు దైన్యంబు జెందిపారి దనమరుగుజొచ్చిన నిటలాక్షుండు కోపంబుగదుర కమలాక్షునిపై ననేకసాయకంబులు బరపిన పీతాంబరధరుండు వానిని నివారించిన గరళకంధరుండు బ్రహ్మాస్త్రాదిదివ్యానేకాస్త్రంబులు ప్రయోగించునెడ నయ్యస్త్రంబులనన్నింటి నుపసంహరించి త్రిజగన్మోహనాకారుండగు చక్రధరుండు సమ్మోహనాస్త్రంబు వైచిన శంకరుండు సమరంబు చాలించి నిద్రాసక్తుండై వృషభేంద్రునిమూపుపై వ్రాలె కృష్ణుండు ప్రతివీరుల దునుమాడుచుండె.

ఉషా॥ వాక్యం॥ తర్వాత నేమయ్యెనో వివరింపుము.

చిత్ర॥ సావధానంబుగ నవధరింపుము మురారిప్రియకుమారుండగు మారుండును పురారికుమారుండగు కుమారుండును బోరునెడ శంబరాది బాణఘాతంబుల కోర్వంజాలక కుమారుండు పరబలంబులు పక్కపక్కన నవ్వ బారిన.

ఉషా॥ వాక్యం॥ (దరహాసముతో) చిత్రరేఖ అప్పునే పరాక్రమశాలియగు మామామతో బోరి కుమారస్వామి బారిపోయెనా నామనంబునకు మహాహ్లాసంబు గల్గుచున్నది మరియు వివరింపుము.

చిత్ర॥ వాక్యం॥ నటుపిమ్మట వైరి వీరభయంకరాకారుండగు సాంబునితో పోరొనర్పం జాలక మీ యనుజుండగు బలుండు బారి బాణుని వీరిందికరిగె బిదప హలాయుధుముసలఘాతంబున సిరంబులుపగిలి రుధిరంబు దొరుగ కుంభాండకూపకర్ణులు నేలంగూలిన సైన్యంబు దైన్యంబు జెంది మీతండ్రి మరుగుజొచ్చె నప్పుడు దానవేశ్వరుండు కోపాటోపంబు గదుర నార్చిపేర్చి శ్రీకృష్ణుం దలపడియె.

ఉషా॥ వాక్యం॥ మరియు నేమయ్యెనో వివరింపుము.

చిత్ర॥ వాక్యం॥ గోవిందుండు నీతండ్రిపై ననేకశరవర్షంబులు గురియుచు మైమరుపులూర్చి నాయుధంబుల నుగ్గుజేసి విరథుంగావించిన లజ్జగొని మొగంబువంచి దిక్కులు నిరీక్షించుచుండ బాణునిజననియుత్రియగు కోటరవిగతవస్త్రయై చనుదెంచి కృష్ణున కెదురుగా నిలిచిన పీతాంబరధరుండునగుచు రథంబు దొలగందోలుకొని చని సైన్యంబుల సంహారిం

పుచుండ బాణుండుల్లంబున గలంగి కాంచనమణిసారోజ్జ్వలభూషణ
ములు ఝల్లుఝల్లున బుడమింబడ యాదవులు పక్కపక్కన నవ్వ బా
దహతి బుడమి గంపింప దిరిగిజూచుచు బారి పురంబుజొచ్చె మరియు
యేనరిగి వచ్చుట జరిగిన సమాచారంబెరింగి వచ్చినపిదప జెప్పెద,

(అని యిరువురు నిష్క్రమించుటం)

గద్యం

ఇతి వసిష్ఠ గోత్రపవిత్ర హీరమాంబగర్భ రత్నాకర రాకా కైరవ
మిత్ర కిషన్ శింగ్ పుత్ర భూసురాగ్రేసరాశీర్వాద పాత్ర
సకల సుకవిరాజమిత్ర రాజా రామానంద కవి
పాట్రగాపక్ చే రచియింపంబడిన యుషా
పరిణయ నాటకంబునందు
ద్వితీయాంకము,

శ్రీకృష్ణార్పణం,

శ్రీరస్తు.

తృతీయాంకము.

౧౫-వ రంగం — చెరశాలసీన్.

అనిరుద్ధుడు చేరుట.

అని॥ క॥ మదికేమి దోచదాయను । మదిరేక్షణదలచినంత మదనుండేద
యన్ । పదనగు నరవిరిశరముల । మదినాటగనేసియార్చె మదమెలరా
రన్॥ (వాక్యం) మరేమిదోచకయున్నది యీమగువమరుపురాకయు
న్నది అలనాడు దనజనకుండు కోపాటోపంబున నాలుకేలన్ గీలించు
కొని ఝళిపించుచువచ్చినప్పుడు సబా చిరునగవుగడురు నెమ్మొగంబు
వెలవెలబార పెదవుల తడియార టప్పటప్పున కనుకొలకులసిరాలుక
మేనుసోల చిత్తరుబొమ్మపగిదిస్రుక్కిపడి యున్నరని నామొగంబునెగా
దిగజూచు యక్కన్నెమిన్న నెన్నదరమా మరియు,

ఉ॥ చక్కని చెక్కుటద్దముల సారెకు పంగ్మొన లంటజేయుచున్ ।
చక్కెరమోవి తేనియలు చయ్యనగ్రోలుచు మోదమందుచున్ ।
నిక్కచనుంగవల్ నివిరి నిద్దపుకన్నుల ముద్దుబెట్టుచున్ ।
చక్కెరబొమ్మతో సురతసౌఖ్యముజెందు టదెన్నడో కదా॥

వాక్యం॥ మరియు,

సీ॥ వగలాడినును మేను బిగియకౌగిట జేర్చి కొమ్మవాతెరసుధల్ గ్రోలిగ్రోలి
ముదితవాల్గన్నుల ముద్దాడి ముద్దాడి చక్కని చెక్కులనొక్కినొక్కి ।
గొప్పనాను గొప్పదెప్పరంబుగబట్టి నతివకంఠాశ్లేషణంబొసర్చి ।
గబ్బిగుబ్బలరొమ్ముగదియించిగదియించి కలితచూచుకములు నులిమిను
లిమి । కళలతావుల పరికించి కాటులుంచి । కొమ్మమరునివానాముపై కరమ్ము
వైచి । ద్రవముబుట్టించి తమినించి భ్రమవహించి । సురుసురము సేయునె
న్నడో మగువతోడా॥ (వాక్యం) మరియు నొక్కనాడు చిగురాకు
నడిదమువానిపోరుదీరినపిదప నీవివిడి జారిసజూచు దువ్వలునలో నిగ
నిగలాడు నును దొడలును వాతెరపై గజిబిజియగు పలుగాటులబాటులు
ను శ్రమజలకణసంయుతంబై కరిగినీరై జారిన తిలకంబును కక్కసంబు
గు పెక్కుచిక్కులుబడి ముఖసరోజంబుపై గప్పుకొని గుప్పుగుప్పున వసి

యాడు నెరికురులును కుచగిరులొరసి చిటిలిపెటిలిపడు శ్రీగంధంబును బడి బడివెడలు వేడినిట్టూర్పులును కులుకు పెనుగుబ్బల పచ్చిగోరుల వ్రేటుల గాటులును తడబడుయానంబును ముడివిడి చీకాకై దొలగిపోయిన రవికయును గలిగి మారుసాధనల బడలి సుఖప్రదనంబులొలుక సొక్కుచు సోలుచు నా చెంత నిలచి సిగ్గుగదుర తలవంచిన నంచయాన మరువరాదు గదా,

గీ॥ కొనుసపియాడ నందియల్ ఘల్లురనగ। ముద్దు మొగమున చిరునవ్వు ముసుకు బడగ। నిబ్బరపుగబ్బి చనులుబ్బి బ్రొబ్బులాడ। వికల పానుపు దరి జేరు విద్రుమోష్ఠి॥ (వాక్యం) మరియు నొక్కనాడు పుడమింగల ముచ్చటల నెల్ల జెప్పుచు ప్రొద్దుబుచ్చుచున్న తరి యేనన్యస్త్రీసంభోగంబును వర్ణించిన విని గిరుక్కున పరాయలుగా తలద్రిప్పుకొని మారుమాటాడక వవల మొగంబై శయనించినంత యేను ప్రార్థించి లేననెత్తిన పొలయలు కారి నకాగలయు నప్పుడు నరమోడ్చిన కన్నులు ద్రిప్పి నెగాదిగ జూచి చూచి తలయూచి రౌద్రరసోచితంబుగ బొమ్మలు ముడివైచి కటకటంబడి కోపంబు నెమ్మొగంబున ముప్పిరిగొన యదల్చి యోరి యుపయా దయావిహీనుండైన ధాత నాతలనిట్లు వ్రాసెగదా యని దగనివగల బొగలు మగువసుగుణంబుల నెన్న దరమా,

చ॥ సమదమదేభకుంభికుచ సారసపాణి మరాళగామినీ।
కమలదళాక్షి చంద్రముఖి కాంతుని చేతి కటారి సుందరీ।
భ్రమరసువేణికంబుగళ భాసురగాత్రి దలంచినంతనే।
సుమశరు డార్చి పేర్చెనిక సుందరి నెగతిజూతునక్కటా॥

వాక్యం॥ ఏను మాటిమాటికి దురుసుగ మారుపోరు జేయుచుండ యరమోడ్చిన కన్నుగవలు నొకమారైన రెప్పలిడక నెగాదిగ జూచి చూచి భళీ భళీ బాగు బాగు యానాన యయ్యా నిక విడువవలదని మెచ్చిక హెచ్చి మెచ్చుచు బిగ్గరకౌగిలించి మోవియాని చెక్కులనొక్కి కన్నులు ముద్దిడి మీసంబు దీటి బిదప దృష్టి దీసివైచిన యమ్ముద్దియ ముద్దులు దణింపదరమా,

క॥ మట్టెల్ రొద సేయుగ చను। గట్టసియాడంగ కౌను కంపంబందన్।
గుట్టుదొరంగగ మారుని। పట్టపుదొరసాని మాడ్కి పణతి డసర్చున్॥

వాక్యం॥ ఒక్కనాడు సంతోషస్వాంతయై వేడుకగా గూర్చొని సదయుని రా
రమ్మని జారదీసి కులుకు ఛళుకు బెళుకు సిబ్బెపుగబ్బిగుబ్బలకసిదీర హు
మ్మని పెన్నునగ్రుమ్మచు మరుమందిరంబు చెమ్మగిల నిగనిగయును ఘుఘు
కు నునుదొడల నడుమనిడుకొని కరకంకణంబులు ఘల్లుఘల్లుమన వ్రాయ
వాడియగు నఖాగ్రంబుల చిటుకుచిటుక్కున తలగ్రుక్కుచు ఘళ్ళుఘళ్ళన
వ్రేళ్ళువిరచి నునుచెక్కుల నొక్కి సొక్కజేయు చక్కరబొమ్మను
దలంచిన నిలువదరమా,

సీ॥ కలనైన నిను బాసి నిలువజాలనటన్న కలనైన నిను బాసి నిలువననును।
నినుజూడకుండిన నిల్వజాలనటన్న నినుజూడకుండిన నిల్వననును।
నినుకౌగిలింపక నిల్వజాలనటన్న నినుకౌగిలింపక నిల్వననును।
నినుగూడకుండిన నిముసమోర్వనటన్న నినుగూడకుండిన నిల్వననును।
నధరమానెదననిన దానధరమాను । చెక్కునొక్కెదననిన దా చెక్కు
నొక్కు। క్రీడసల్పెదననిన దాక్రీడసల్పు।వలదనుచుబల్కినగాని దానల దె
యనును॥ (వాక్యం) మనుపు యాముద్దులగుమ్మవద్ద జేరి దానిముద్దులు
జూచిచూచి నిద్దుర లేదయ్యె నిప్పుడా చక్కరబొమ్మ పక్కబాసి
దాని చక్కదనంబులు లెక్కింపుచు సొక్కరాదయ్యె ఆహా మరుని
మాయ నేమనవచ్చు.

క॥ నవ్వీన పక్కననవ్వును। నవ్వక నేనలిగియున్న నవ్వకనలుగున్।
దువ్వీన యలుకలుదువ్వును।పువ్వులుముడిచినను నలరిపువ్వులుమాసెడున్॥

వాక్యం॥ మరియు మారుని కేళిలో జరగుమాసనని దిగ్గునలేచిపోవుచుండ
యేను నిలుపోపక జాలక కొమ్మ పోవలదు రారమ్మని పైసెరగు
బట్టిలాగిన నించుకతలవంచి నోరచూపుజూచును ముసిముసి నగవుసగు
చు సిగ్గును మోహంబునుంగదుర గలసమాచారంబులు దెలిపి నిమ్మని
విలుకాని కేళింగలయు గమకించు యచ్చిలుకలకొలికి చిన్న చెక్కిలి
సేయుంగదా,

గీ॥ రతిపతిక్రీడ నేనతిరభసముగను। సలుపబడజాలనని గబ్బిచనులగ్రుమ్మి।
యెద నెదను జేర్చిమది ముదమొదవబిగియ।కౌగిలించి శభాననినినుల దేల్చు॥

వాక్యం॥ యా లలనాశిరోమణి పదసంకజంబుల నలదిన లత్తుక నాపాదం
బులనంటి కెంజాయరంజిల్ల నిలిచినిలిచి తమిగదుర తొడల్గొడల్ సిపియు

నీవియు నాభియునాభియు రోమమ్మునురోమమ్మును వాతెరవాతెరయు మో
మును మోమును గదియించి బాహులతావితానంబుల బిగియించి గా
ఢాలింగనంబుజేయుచు ముదమెదబొదల నానందించుచున్నవాఁడోగదా.

క॥ ముకురము ముందరనిడుకొని। చికురంబులచిక్కుదీసి సిగ్గుగదురగా।
వికసితముఖియై భ్రమగొని। పకపకనగినగుమటంచు పల్మరువేడ్కన్॥

వాక్యం॥ కాంచన కింకిణీ కిణకిణారావసంకుల ఘనజఘన ప్రభ లెసగ నెదు
రొత్తులిచ్చుచు భళీభళీయని మెచ్చుచు రవలకుతికంటు నిగ నిగ యని
హాయలుగా గునిసియాడ కోకిలపారావతాది పలుకులు బలుకుచు
మిగుల నులుకుచు ముక్కుముంగర ముత్తియంబు మోవిగదిరి ముద్దు
గులుక మోహంబులొలుక మోవియూనుచు కుసుమమాత్రికాది హా
రావళులు గునిసియాడ గొబ్బున చనుగుబ్బలెదరొమ్మున కసిదీరగ్రు
మ్మచు సగము మొగిచిన కనుగవలును సగము నగవును సగము సగ
మగు జిలుగుపలుకులును సగము గోరికిన మనువులును సగము మురి
పంబును సగము తెలివియునుం గలిగి రతిగలయు సతి నాయురంబుపై
వ్రాలుచున్నదోగదా.

గీ॥ కంజదళనేత్రిగజయానకంబుకంఠి।వలపులమిటారియొయ్యారికులుకులాడి।
ముచ్చటలమూట శుకవాణి మోహనాంగి। నెట్టులగనుగొందు మదికినిం
కేదిమందు॥ వాక్యం॥ మరియు॥

గీ॥ హంసగామినియలివేణిపద్మపాణి।కువలయదళాక్షి గుసుకుచకోమలాంగి।
కుందకోరకరదన పూర్ణేందువదన। జేరితేమిమీర మరుపోరు జేయునెప్పు
డో॥ (వాక్యం) ఆహా,

క॥మదవతి రమ్మని కమ్మని। యధర సుధారసము గ్రోలి యతివేడుకతో।
నెద నెదగదియగ మారుని।కదనము గావించుటెప్పుడో కామినిమణితోన్॥

వాక్యం॥ ఆహా యిక నిలువతరముగాదు నారాయణా నన్నురక్షింపుము.

క॥ నీసంకల్పంబెట్టిదో। శ్రీశ రమారమణ భక్తసేవితచరణా।
వాసవరిపు మదహరణా। కేశవముచికుందవరద కృష్ణమురారే॥

వాక్యం॥ జగద్రక్షకా చక్రధరా దయానిధే (యని పైకిజూచి) మెరుంగు
దీగెతెరంగున నాకాశపథంబునను వెడలి నను గనుంగొనుచున్న యువతీ
లలామం బెవతిగావచ్చును,

ఆకాశపథంబుననుండి మదిరాక్షి చేరుట.

మది॥ (తనలో) కావలివారలు నిదిరించియున్నారు యీయనిరుద్ధుండా క్రూరుండు మోహావస్థచే పరితపించుచున్నవాడు యుషాసుందరి సమాచారంబాసాంతం బీతనితో జెప్పవలయు (అని ప్రకాశముగా) యదువరేణ్యా యేను మదిరాక్షి యనుదానను నీప్రాణసఖియగు నుషాసుందరి భవదీయసమాచారంబు లరసిరమ్మని నన్ను నీపాలికనిచె.

అని॥ మదిరాక్షీ యాసుందరీమణి యేమేమిజెప్పెనో వినజెప్పుము వినియెద.

మది॥ వాక్యం॥ వీరవరేణ్యా! శుభవార్తలు వినుము నీసమాచారంబాసాంతంబు గనారదమునివలనవిని ద్వాదశాక్షౌహిణీబలయుతుండై శ్రీకృష్ణుండువచ్చి బాణాసురునితో ఘోరంబుగ పోరుసల్పుచున్నవాడు.

అని॥ వాక్యం॥ అవురౌరా మేలుమేలు చింతింపనవసరములేదు సరి మదిరాక్షీ! యుషాసుందరి సమాచారంబులం జెప్పుము.

మది॥ ఇదుగో పత్రికలిఖియించి పంపించినది దీనిం జదువుకొమ్ము (అని పత్రిక నిచ్చుట,)

అని॥ వాక్యం॥ అహా ప్రాణేశ్వర! నాకొరకై వచ్చి మజ్జనకునిచే నాగపాశంబులం గట్టుబడి చెరశాలలో జిక్కితివా చక్కనయ్యా నా పురాకృతదుష్కృతం బేమనవచ్చు యేనేమిజేయంగలదాన నీసమాచారంబు తెలియంజేయుము (అని చదువుకొని తలయూచి) ఆహాహా నా ప్రాణనాయకీ! హస్తాక్షరములా సరి మదిరాక్షీ కావలివారలు నిదిరించియున్నారుగాని నన్నొక్కసారి యుషాసుందరిమేడపైకి గొనిపొమ్ము వచ్చెద,

మది॥ రసికాగ్రేసరా వేగిరపడవలదు ధైర్యంబవలంబింపుము నేనిచ్చట నుండిన రహస్యంబహాస్యంబగుంగాన నిన్నుగొనిపోవుట కిదిసమయంబుగాదు యిక నేనరిగెద నీవు లోనికరుగుము.

(అని యిరువురు నిష్క్రమించుట.)

౧౬-వ రంగం—సభామంటపసీను (బాణుడు చేరుట.)

బాణు॥ (తనలో) దైవమా యిక నేమిజేయుదు.

గీ॥ కుడిచికూర్చుండజాలకకుమతినగుచు। ఘనులను తెప్పగా జేసివసగిదాట।
దలచినటుల నుమానాథుదరికినరిగి । పౌరుషంబులుబలికి నేభంగపడితి॥

వాక్యం॥ మరియు.

గీ॥ ఉరకశలభంబులగ్నిపై కురుకుమాడ్కి। మంత్రివర్యుల వాక్యముల్మదిదలపక। కంసమర్దనుతోఁ బోరగలననటంచు। నాలమున కేగి ధైర్యంబు గోలుపోయితి॥

వాక్యం॥ అకటకటా నన్నింత యవమానంబు జేసిన విధి నేమనిదూరుదు మనుజాసనుండనగు నన్ను నరుండగు కృష్ణుండు పరాభవంబు జేయవలయునా (ఆలోచించి) నా పురాకృతకర్మం బిట్టులుండ నేనేమి జేయం గలవాడ నుమానాథుండగు ఫాలాక్షుని పాలికిం బోయి నాతో భుజాయుద్ధంబు జేయుమని పలికిన శంకరుండు కోపోద్దీపితమానసుండై కటకటంబడి శపియించినందుకుగదా నాకీదురవస్థ తటస్థంబైనది సత్తుగాకయున్న ద్వారకానగరంబుననున్న యనిరుద్ధునిపై యుషాకన్య మోహించి వానిం దోడ్తెచ్చి నోరు తెరుంగకుండునటుల దన సౌధంబున నుంచుకొనుటయు పిదప దానికి గర్భంబు నిలుచుటయు నదివిని యేను సహింపంజాలక వానింబట్టి చెరబెట్టుటయు నారదుం డీవృత్తాంతంబు శ్రీకృష్ణున కెరింగించుటయు ద్వాదశాక్షౌహిణీబలయుతుండై బలభద్రాదుల గూడుకొని మురాంతకుండు దండెత్తివచ్చి మన్నగరంబు నిరోధించుటయు కుంభాండుండు సంధిజేయుమని నీతిజెప్పిన నేనదివినక నిరాకరించుటయు చూడంజూడ నిది మృత్యుంజయుని దీవనయేకదా మరియు నుషాకన్య మూలంబున యీరాక్షసవంశంబునకు నాశనంబు గలిగినది (అని ఆలోచించి కోపముతో) యీ దుర్మార్గురాలిని కూతురని మన్నింపవలయు నా కరవాలంబున నుషాకన్యశిరంబు దునిమెద (అని ఖడ్గంబుగైకొని) ధిక్ ధిక్ సద్బ్రాహ్మణుండనై శివభక్తాగ్రేసరుండ ననంబరగి స్త్రీహత్య జేయవలయునా హాహాహా (యనిఖడ్గంబు నేలంబడవైచి నిశ్చేష్టితుండై ఆలోచించి) సరి యదువీరులతో బలవద్విరోధంబు నాకేల నుషాసుందరి ననిరుద్ధసహితంబుగ భూషణభూషితులం గావించి శిబికారోహణంబు జేసి భేరీభాంకార నినదంబులు చెలంగంగొనిచని కృష్ణున కొప్పగించి వైరంబుమాని బ్రతుకవలదా మరియు కృష్ణుండీ భూభారంబు మాన్చుటకై యవతరించిన శ్రీమన్నారాయణుండని శంకరుండు మున్నె నాకుపదేశించె నట్టివానితో మైత్రిసేయ మేలుగదా (అని ఆలోచించి) హా గరుడగంధర్వ కిన్నరపన్నగ కింపురుషాదులం గెలిచి శంకరు మెప్పించి వరంబులు వడసి సహస్రబాహుండనై దేవకీనందనుపాలికి శర

ణనిపోనలయునా యేనార్చి పేర్చిన బ్రహ్మాండభాండంబులు బిలబుద్బు
దంబులభంగి నవిసిపోవలదా (అని తిరిగిజూచి) అసురవీరులు [illegible]
గులై హతశేషులగు నస్త్రంచయులు వచ్చుచున్నవారు.

(భటులు చేరుట.) సురటరాగం-ఏకతాళం.

భటు॥ మనవివిన వె దనుజనాథా।మా। మనవివినవె దనుజనాథా॥ప॥ ఘనపరా
క్రమశాలియగు నీతనయుడును కుంభాండమహా[illegible]। దనుజవీరులు [illegible]
బున దునియుటై రకటకట హాహా॥మ॥

వాక్యం॥ అసురేంద్రా యనేక రాక్షసవీరవరేణ్యులు సంగరాంగణంబున [illegible].

బాణు॥ భటులార! యావనవీరులలో నెందరు మడిసిరి.

భటు॥ వాక్యం॥ హుతాశను ముఖంబునం బడిసంతరించిన [illegible] ద
నీయంబుపగిది శౌర్యధైర్యగాంభీర్యంబులు [illegible]
జక్కాడుచున్నవారలుగానివారిబలంబులలో [illegible].

బాణు॥ త్రిపురారియు భూతభేతాళపిశాచ గుహ్యకాది[illegible]
బోయి రేమైరి.

భటు॥ దానవేంద్రా! శార్ఙ్గశరాసననిర్ము[illegible]
ఘాలక కొందరు దశదిశలకుం బారిరి దిగిభకర్ణకోటరంబులు [illegible]
లిన పాంచజన్యభైరవరావంబు విని గుండియలవిసి కొందరు [illegible]
లిరి యిట్లనేకవిధంబుల విరిగి పారిరి [illegible]
మూర్ఛిల్లిన నతనివలన శీతజ్వరంబు జనియించి [illegible]
పునప్పుడు మురహరుకోపానలంబున [illegible]
రంబుపై గవిసిన యారెంటికి ఘోరంబగు [illegible]
శీతజ్వరంబు భయభ్రాంతివహించి చేయునది లేక [illegible]
డగు దేవకీనందను పాదారవిందంబులంబడి [illegible]
ధరుండు దయారసంబు దళుక[illegible] శీతజ్వరంబుం గనికరించె [illegible]
నా చక్రపాణి పరాక్రమంబు వర్ణింపంజాల.

బాణు॥ (చింతించి కోపముతో) చూచుచు నాబలంబు [illegible]
జని యదువంశారణ్యంబు మదీయబాణానలంబున భస్మపటలంబు [illegible]
వించి వచ్చెద. (అని అందరు నిష్క్రమింతురు.)

౧౭-వ రంగం యుద్ధభూమిసీను.

కృష్ణుడు బలదేవుడు సాత్యకి ధనుర్బాణధారులై చేరుట.

కృష్ణు॥ బలదేవా! కాలకింకరసమాన భయంకరాకారులగు భటసహస్రంబులు గొలువ కరితురగశ్యందన సందోహంబులు వెలయ మనపైకివచ్చుచున్నవార లెవరో నవలోకింపుము.

బల॥ కృష్ణా మున్ను నీచే నొచ్చి సిగ్గువిడిచి పారి పురంబుఁజొచ్చి హతశేషులవలన సంగ్రామసమాచారంబు నెరింగి యిట్లు వచ్చుచున్నవాడు బాణుండు గావచ్చును.

కృష్ణు॥ చక్కగా నవలోకింపుము. (అని సాత్యకి దెసజూచిన,)

సాత్య॥ అన్నా! మురాంతక తపనీయశ్యందనంబున మణిమయమకుట శ్రేయూరహారకంకణ విరాజమానుండై దనకరసహస్రంబుల ననేకాయుధదీధితులు వెలుగ మనపైకి వచ్చుచున్నవాడు బాణాసురుండు.

కృష్ణు॥ (కోపముతో) అక్రూరా ప్రద్యుమ్నా సాత్యకీ తాలాంకా మీరలరిగి సైన్యంబుల సంహరింపుడు, యేను బాణునిగర్వంబు సర్వంబు నపహరించెద. (అని అందరు నిష్క్రమించుట.)

౧౮-వ రంగం యుద్ధసీను— (బాణుడు భటులు చేరుట.)

బాణు॥ భటులారా మనపైకి వచ్చుచున్నవారలెవరెవరో నవలోకింపుడు.

భటు॥ యామినీచరేంద్రా! వారు కృష్ణబలభద్రసాత్యకి ప్రద్యుమ్న గద సాంబసునందనాది యాదవవీరులదుగో చేరవచ్చిరి. (అను నెడ తెరలో)

ఆలలలలల (యని గొప్పధ్వని వినబడుట.)

భటు॥ అదుగదుగో రానేవచ్చిరి (తిరిగిచూచి) దైత్యేశ్వర సైన్యసుగ్రీవ మేఘపుష్పవలాహకంబులం బూన్చినయరదంబున గరుడధ్వజంబుగ్రాల దారకుండు దేరుదోల శ్రీకృష్ణుడిదుగో రానేవచ్చె. (కృష్ణుడు చేరుట.)

బాణు॥ కృష్ణా నిలునిలు.

కృష్ణు॥ దోషాచరా! నాబారింబడి బాణంబులతో బోగలవా.

బాణు॥ నందనందనా పూతనతృణావర్త శకటాసురవత్సాసుర ధేనుకాసుర గార్ధభాసుర బకాసుర చాణూరముష్టికాసుర కంసకాలయవనాది దుర్బలులసంహరించితినని గర్వంబుననన్నెదిర్చితివి యిక నెందుబోవచ్చు నిలునిలు.

కృష్ణు॥ వరే దోషాచర మహేంద్రాదుల నంగర్వంబున సురుల ప్రలాపించుచు
న్నావు నరి రణరంగంబున ధైర్యశౌర్యగాంభీర్యంబులు [illegible]
నాతో పోరొనర్చెద వేని నిన్ను నీవాక్యంబులకు తగిన [illegible] నిలుపుదును.
బాణు॥ వరే పశులగాపరి నందవ్రజంబులో పాలు [illegible] వెన్న మ్రింగినట్లు
దిని వ్రజకామినీశిరోమణులయెడ జేసిన ధూర్తత్వంబులు [illegible]
రారమ్ము పోరొనర్తము.
కృష్ణు॥ ఓరి దోషాచర యిదె వచ్చితి నిలువరా. (అంతట నిష్క్రమింతురు.)

శంకరుడు జేరుట.

శంక॥ శాకిని ఢాకిని గుహ్యక భైరవ భేతాళ పిశాచ [illegible] ప్రమథు
లారా! మీరలీ సాత్యకి ప్రద్యుమ్న అక్రూర [illegible]
నందాదులతో పోరుసేయుడు (తిరిగిచూచి) అదిగో [illegible]
నుడు బాణునిపై గవిసి ఘోరంబుగ [illegible] తురంగంబులు [illegible]
సూతుని జెగటార్చి పతాకంబు దునిమి [illegible]
గావించి మణిమయమకుటకేయూర వలయకుండలగదాదులు [illegible]
మాపి కరంబులు దునుముచున్నవాడు యిచ్చోట [illegible]
యికసేనరిగెద (అని శంకరుండు నిష్క్రమించును)

కృష్ణ బాణాసురులు జేరుట.

కృష్ణు॥ క॥ బాణా దొలగించెద మ। ద్బాణాసనము [illegible]
ప్రాణంబులు నిదె చూడుము। [illegible] ॥
వాక్యం॥ వరే విరథత్వంబు [illegible] కరంబులం దునుమాడంబడితి [illegible]
యీశరంబునం దుని మెద నిన్ను రక్షించువారెవ్వరు గలరు [illegible]
బాణు॥ (చేతులెత్తి హాయని దైన్యముతో) హా ప్రమథనాథా! [illegible]!
గీ॥ దీనవత్సల శంకర దేవదేవ। [illegible]।
పార్వతీనాథ శశిధర ఫాలనేత్ర। నన్ను [illegible]
వాక్యం॥ మదంబున నిన్నెరుంగక నపరాధంబొనర్చితి [illegible] ప్రాణంబులు
రక్షింపవే పార్వతీరమణ (అనుచుండ,)
(శంకరుడు చేరుట.) [illegible]
శంక॥ దయజూడుము దయజూడుము। భయభంజన [illegible]। [illegible]
నుత మురహార॥ ద॥ కరుణాకర [illegible] ॥దయ॥

(వాక్యం) కృష్ణా! నీమహాత్యం బెరుంగక గర్వించి సిగ్గుచెడినీకెగ్గుజేసితి గాన నది క్షమియించి వీనిరక్షింపుము,

కృష్ణు॥ చంద్రశేఖరా! నీప్రార్థనంబుగైకొని వీనింకరుణించితి నికవీఁడు నీభక్తాగ్రేసరుండై జరామరణంబులులేక నుండగలఁడు,

శంక॥ యామినీచరా! నీవీతత్క్షణంబునంజని యనిరుద్ధ నుషాసుందరుల దగినతెరంగున నలంకారంబుగావించి మంగళ సూర్య రావంబులు చెలంగ వధూవరులఁ దోడ్తెచ్చి కృష్ణునకొప్పగించి యీమహానుభావుని శరణంబువేఁడి బ్రతుకుము పొమ్ము. (అందఱు నిష్క్రమించుట)

౧౯-వ రంగం—సౌధసీమ. (ఉషాసుందరిచేరుట.)

ఉషా॥ ఆహా! ప్రాణనాథుండు మఱుపురాఁడుగదా,

చ॥ వకపకనవ్వివేఁడుకొను బాయగజాలనటంచు బల్కుచున్ ।
దకపికలాడులెమ్మనుచు దగ్గరజేరి పరాకుజెందుదా ।
నకుటిలవృత్తిదత్తరిలు నంబుజలోచన కావవేయనున్ ।
మకరపుడాలువాని విరిమార్గణపఙ్క్తులు దాకినప్పుడున్॥ వా॥మరియు,

గీ॥ నట్టినాప్రాణనాథుని నటనలెల్ల । కన్నుదోయికి గన్పట్టుచున్నవిపుడు ।
నేమిసేయుదుయావిధి నేమనందు । కటకటాపతినేరీతి గాంతునోకో॥

సీ॥ శుకవాణిరమ్మనిసుందరాంగుడునన్నుఁ జేరబిల్చినవేడ్క జెప్పదరమె।
కనకాంగియనిబిగికౌగిలించెడిహాయెల్ రొంతనివలుమారులెన్నదరమౌ
యధరపానకమానియులరిపక్కునవ్వి నట్టిసంతోషంబులరయదరమె।
కళలంటినెమ్మదిగరగించుచాతురీ గణనసేయగనేరికైనదరమె।
సమయమెరిగి మారునిపోరు సల్పునేర్పు । వర్ణనముజేయరా దెంతవారికైన । గాననాప్రాణనాథుని గలసిమెలసి। కనులపండువుగాజూడ గల్గుటెపుడొ॥

గీ॥ పురుషులుము పువ్వుబోఁడులు పుడమిమీఁద । గలసిమెలసినవారలు గల్గరుగాని । నామనోహరుతోసాటి నవనియందు । గలుగనేరరు రసికాగ్రగణ్యులరయా॥ (వాక్యం) మరియు,

సీ॥ నామనోనాథునినాముద్దుసామిని నాప్రాణవల్లభునాదువిభుని।
నాపెన్నిధానంబునాపాలిదైవంబు నానోముపంటనునాదుపతిని।

నాముచ్చటలమూటనా మోహనాంగుని నామారసుందరునబ్జముఖుని!
నాకోర్కెలీడేర్చు నాచక్కనయ్యను నాసుకుమారుని నాదువరుని!
పజ్జయెడబాసి దినములీపగిదిగడుప । నాయదిగులాయె మిగులనన్యాయమా
మాయె । మదికిదోచకపోయె యేమరునిమాయె । నేమిసేయుదు నెం
టులోర్తు నెంపుజాత్తు॥ (వాక్యం) ఇకనేమిసేతు ఆహా వొక్కనాడా
చక్కనయ్య కిలకిలనవ్వుచు కందువమాటలాడుచు వీణమీటుచు పా
ట బాడుచు చెలగుచు చేతులు దట్టుచున్నంత యురమునబొంటు గిరు
దాలహావుసును చెక్కులచక్కదనంబును కన్నులతేటయును మీసంబు
ల దీటుటయును నాదియగువానింజూచిచూచి మనంబునంగరంగి యీ
మదనమోహనాకారునిపైబడి తమినిలుపంజాలక మోవినొక్కి సుగంధ
బంధురంబగు చందనతరోవరంబుం జుట్టిపట్టుకొను భుజంగి చందంబున
గాఢాలింగనంబుజేసి మదనకదనంబునకు రారమ్మనివేడిన కలికి! దీనా
ప్రసంగంబులు గలవాయనిన యేనించుకకోపంబున దలవంచుసమయం
బున రివ్వనపైకొనునాటి హాయితలంచిన నిలువదరమా,

సీ॥ నేనురమ్మనిపిల్వ దానురమ్మనిపిల్చు గౌగిలించిన బిగికౌగిలించు!
నేనువాతెరగ్రోల దానువాతెరగ్రోలు చెక్కునొక్కసనును చెక్కునొక్కు!
నేనుముద్దాడిన దానుముద్దాడును గిలిగింతజేయ గిలిగింతజేయు!
నేనునవ్వుచునిల్వ దానునవ్వుచునిల్చు మోడిజేసిన దాను మోడిజేయు!
గేలిజేసినతోడనే గేలిజేయు । రతులనేనేల దానసురతుల నేలు ।
చాలుచాలన దాచాలుచాలయనును । హాయనోహార యనిన దానట్టి
యనును॥ (వాక్యం) ఔరా! యీమోహంబు నన్నింత దీనదశకు
దెచ్చెంగదా నేనేమిసేతు (అని తిరిగిచూచి) అల్లదుగో మదిరాక్షి
చిత్రరేఖ వచ్చుచున్నారు. (చిత్రరేఖ మదిరాక్షి చేరుట.)

అశ్రుతరాగం-ఆదితాళం.

చిత్ర॥ సుందరి నీభాగ్యమెన్న చోద్యమాయనే! మందగమన మాకుబ్రహ్మా
నందమాయనే॥ సుం॥ సఖియనీదు జన్మమెంతో సఫలమాయనే । సుఖి
[illegible] నాంగిరో॥ సుం॥

[illegible] గింపుము.

[illegible]లు సంగోపనింబడినవార్తవిని మీ

తండ్రి క్రోధోద్రేకంబునజని కృష్ణునెదుర్కొని పోరుసల్పునప్పుడు చక్రధరుండు కోపంబుదీపింప భుజములనునికరంబులుదునిమి శిరంబుద్రుంచుటకై ప్రయత్నించిన మహాదేవుండరుదెంచి బాణునిరక్షించుటకై శ్రీకృష్ణుని ప్రార్థించె సదాశివుని ప్రార్థనంబుగైకొని ప్రసన్నుండై యదువల్లభుండు బాణుని యనుగ్రహించె మరియు నిన్ను నీమనోహరుని దగినతెరంగున శ్రీకృష్ణుని సన్నిధానంబునకు గొనిచనుటకై మీతండ్రి (అని తిరిగిచూచి) అదుగదుగో వచ్చుచున్నాడు మదిరాక్షీ యికపోదమురమ్ము

(అని అందరు నిష్క్రమించుట)

౨౦-వ రంగం — మేడసీను॥ భ్రమరవేణి శుకవాణి ప్రవేశించుట.

భ్రమ॥ శుకవాణీ! ఉషాసుందరిసమాచారంబు నీవెరింగితివేని నెరింగింపుము.

మది॥ భ్రమరవేణీ! వినుము యుషాసుందరిని ననిరుద్ధుని ననేక మణిసారోజ్వలభూషణాంబరాదులనలంకరించి మంగళవాద్యగానంబులు చెలంగ మహావైభవంబునగొనిచని కృష్ణునకొప్పగించినంత వారలీవధూవరులం దోడ్కొని ద్వారకానగరంబునకరిగిరి నేడేవివాహమహోత్సవంబట నేనును చిత్రరేఖయుమదిరాక్షి మొదలగువారందరము ద్వారకానగరంబునకరుగుచున్నవారము ఉషాసుందరిపరిణయంబుజూడనీవువచ్చె —

భ్రమ॥ సఖీ! మీతో నేనువచ్చెద.

శుక॥ నల్లయిన పోదమురమ్ము. (అని యిరువురు నిష్క్రమించుట

౨౧-వ రంగం-వివాహమండపసీను.

కృష్ణుడు అనిరుద్ధుడు యుషాసుందరి మొదలగువారలు జేరుట విద్యుక్తప్రకారముగా వివాహముజరుపుట.

మంగళారతి. సురటరాగం-ఏకతాళం.

రామజయజయమంగళం। శ్రీరామజయజయమంగళం॥ రా॥ జగదభిరామనతసూ। త్రామ పావననామ శ్రీరఘు॥ రా॥ క్షీర వనధిగభీదర। మారమణిమయహార శ్రీరఘు॥ రా॥ శూర శ్రీనసూర్పరివరపీ। హవిదార శ్రీరఘు॥ రామజయజయమంగళం॥

గద్య. ఇతి వసిష్ఠగోత్రపవిత్ర హీరమాంబగర్భ రత్నాకరరాకాకైరవమిత్ర శింగ్ పుత్ర భూసురాగ్రేసరాశీర్వాదపాత్ర సకలసుకవిరాజమిత్ర రాజా రామానంద గ్రాపర్ చే రచియింపంబడిన యుషాపరిణయనాటకము

సంపూర్ణము. శ్రీ